ఎండల్లో వాన కోయ్

-కురిసిన జల్లులు, సేదదీరిన భక్తులు

తిరుమల,మార్చి 22ప్రభాతవార్తప్రతినిధి:

మండుతున్న ఎండలకు చల్లని వాతావరణం మారడంతో శనివారం సాయంత్రం తిరుమలలో ఒక్కసారిగా చిరు జల్లులు పలకరించాయి. సాయంత్రం కొద్దిసేపు కురిసిన వర్షానికి భక్తులు సేదదీరారు. వేసవికాలం మొదలవడంతోనే తిరుమలలో వేడి తీవ్రత ఉంది. దీనికితోడు భక్తులు ఎండకు విలవిలాడిపోతున్నారు. శనివారం సాయంత్రం మేఘావృతమై కురిసిన చిరుజల్లులతో భక్తులు పులకరించారు. ఆలయం ముందు వర్షపునీటిలో ఆనందపడ్డారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

బ్లూబర్డ్-6 మిషన్ ప్రయోగానికి సిద్ధమవుతున్న షార్

- ఎల్‌విఎం3-ఎం5 ద్వారా అంతరిక్షంలోకి

శ్రీహరికోట (తడ), మార్చి 22 ప్రభాతవార్త

భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోట మే నెలలో అత్యంత భారీ రాకెట్ ప్రయోగానికి సిద్ధమవుతోంది. ఎల్‌విఎం3-ఎం5 రాకెట్ ద్వారా బ్లూబర్డ్ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నారు. ఇస్రో ఈ రాకెట్‌ను సరికొత్తగా రూపొందించారు. ఎల్‌విఎం3ని కొంత మార్పు చేసి అత్యంత బరువైన ఉపగ్రహాలను కూడా అంతరిక్షంలోకి క్షేమంగా చేర్చడానికి ఈ రాకెట్‌ను నిర్మించారు. దీనికి సంబంధించి ఎల్ 110 మరియు సి 25 దశలు ఇప్పటికే షార్‌ను చేరుకున్నాయి. ఎన్ఎస్ఐఎల్ ఆధ్వర్యంలో మరిన్ని ఉపగ్రహాలను ప్రయోగించేందుకు ఎఎస్‌టి స్పేస్ మొబైల్‌తో చర్చలు జరుపుతోంది. ప్రస్తుతం బ్లూబర్డ్ కూడా ఇదే సంస్థ కోసం మన రాకెట్‌ను ఉపయోగిస్తున్నారు. ఈ ఎఎస్‌టి స్పేస్ మొబైల్ వారి మొదటి ఉపగ్రహాన్ని మన రాకెట్ లో ఎర్త్ ఆర్బిట్‌లో ఉంచి పరిశోధనలకు మార్గం ఏర్పడుతుంది.

డ్రగ్స్ నుండి యువతను రక్షించడం

ప్రతి ఒక్కరి బాధ్యత

కళాశాలల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటుకు చర్యలు
డ్రగ్స్ కట్టడికి 45 రోజుల్లో పక్కా ప్రణాళిక రూపొందించి అమలు
కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ మణికంఠ చందోలు పిలుపు

అధికారులతో నార్కొటిక్ కమిటీ సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ మణికంఠ చందోలులు.

చిత్తూరు, మార్చి 22 ప్రభాతవార్త:

డ్రగ్స్ నుండి యువతను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై వుందని కలెక్టర్ సుమిత్‌కుమార్ , ఎస్పీ మణికంఠ చందోలులు పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో శనివారం కలెక్టర్ సుమిత్‌కుమార్ ఎస్పీ మణికంఠ చందోలుతో కలిసి నార్కోటిక్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్, ఎస్పీలు మాట్లాడుతూ దేశ భవిష్యత్తుకు అవసరమైన యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై వుందన్నారు. పోలీసు, రెవెన్యూ, విద్యా, ఆర్‌టిసి సంబంధిత శాఖలు సమన్వయంతో విధులు నిర్వర్తించాలన్నారు. అలాగే ఆర్డీఓలు, డిఎస్పీలు సంయుక్తంగా వారి పరిధిలో గల అన్ని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలలు, కళాశాలల్లో యువత మత్తు పదర్థాలకు బానిస కావడం ద్వారా ఎదుర్కొనే చట్టపరమైన అనే సమస్యలను వివరించాలన్నారు. డ్రగ్స్ నియంత్రణ కోసం పని చేసే స్వచ్ఛంద సంస్థలు సైతం ఇందులో భాగస్వామ్యం కావాలన్నారు. చిత్తూరు జిల్లాకు సరిహద్దుగా తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలు వుండటంతో ఇతర రాష్ట్రాల నుండి డ్రగ్స్ జిల్లాకు సరఫరా అయ్యే అవకాశాలు వున్నాయని ఆర్టీసీ అధికారులు చెన్నై, బెంగళూరు నుండి వచ్చే ఆర్టీసీ బస్సుల్లో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. మత్తు పదర్థాలకు బానిసై లేదా వాటిని సరఫరా చేస్తున్నట్లు ఎలాంటి సమాచారం అయినా పోలలీసు వారికి తెలపాలన్నారు. వారి వివరాలను రహస్యంగా వుంచడం జరుగుతుందన్నారు. డ్రగ్స్ కట్టడికి పోలీసు శాఖకు ప్రజల సహకారం అవసరమని చిన్న పిల్లలను సైతం చాక్లెట్ రూపంలో డ్రగ్స్‌కు బానిస చేసే అవకాశం వుందన్నారు. డ్రగ్స్‌కు సంబంధించి ఎదైనా సమాచారం అందించడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1972 వుందని లేదా సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. జిల్లాలో డ్రగ్స్‌ను కట్టడి చేయడానికి రానున్న 45 రోజుల్లో జిల్లా యంత్రాంగంతో కలిసి పోలలీసు శాఖ సంయుక్తంగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని ముందడుగు వేస్తుందన్నారు. వేసవి సెలవులు రాక ముందే హైస్కూల్ స్థాయిలో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయడం ద్వారా మంచి ఫలితాలు వుంటాయన్నారు. కళాశాలల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలు తప్పక ఏర్పాటు చేయాలన్నారు. మందుల షాపుల్లో డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేనిదే మందులు ఇవ్వరాదని ఈ విషయంపై సంబంధిత శాఖల అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డాక్టర్ సుధారాణి, సమగ్ర శిక్ష ఎసిపి వెంకటరమణ, జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, జిల్లా ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్, చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. అలాగే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమావేశంలో పలమనేరు, కుప్పం నగరి ఆర్డీఓలు, డిఎస్పీలు హాజరయ్యారు.

దస్తా వేజుల రేటు...సపరేటు

పలమనేరులో అధిక ధరలకు నాన్ జుడిషియల్ దస్తావేజుల విక్రయాలు
పట్టనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

పలమనేరు,మార్చి 22,ప్రభాతవార్త:

ప్రస్తుత పరిస్థితులలో ఎవరైన వ్యక్తులు క్రియావిక్రయాలు, ఒప్పందాలు చేసుకోవాలంటే పూర్తిగా నాన్ జుడిషియల్ దస్తావేజుల ద్వారానే ఒప్పందం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రతి ఒక్కరు వారి అవసరాలు,క్రియావిక్రయాలకు,ఒప్పందాలకు ఆ దస్తావేజులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఉంది. ఇదే అదునుగా పట్టణంలో కొందరు నాన్ జుడిషియల్ దస్తావేజు విక్రయదారులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకన్నా పలు రెట్టు అధికంగా దస్తావేజు విక్రయాలు చేపడుతున్నారు. పలమనేరు నియోజకర్గంలోని గ్రామాలు,పట్టణ ప్రజలు వారి అవసరాలకు నాన్ జుడిషియల్ దస్తావేజు కావాలని వెళితే చాలు వారి వద్ద అధిక మొత్తంలో వసూళ్ళకు పాల్పడుతున్నారు. గతంలో దస్తావేజులు అధిక డిమాండ్ ఉందని ప్రభుత్వం నుండి సకాలంలో దస్తావేజులు అందడంలేదని అధిక ధరలకు విక్రయాలు చేపట్టేవారు. గత ప్రభుత్వం నూతనంగా ఈ స్టాంప్ విధానాన్ని ప్రవేశపెట్టడంతో ప్రజలకు దస్తావేజులు పొందడం సులభతరంగా మారిందనుకున్నారు. అయితే ఇప్పటికి అదే పరిస్థితి నెలకొంది. రూ.20 దస్తావేజు ధర మా పలమనేరులో మాత్రం రూ.60 లేదా అంతకు మించి మాత్రమే దొరుకుతుంది సారూ..అంటున్నారు కొందరు విక్రయదారులు.

అవసరాన్ని అధునుగా చేసుకుని విక్రయాలు:

దస్తావేజు కోసం వచ్చిన ప్రజలు,రైతుల వద్ద కొందరు విక్రయదారులు వారి అవసరాన్ని అధునుగా చేసుకుని విక్రయాలను చేస్తున్నారు. నాన్ జుడిషియల్ దస్తావేజులు కావలసి వస్తే రూ.10 దస్తావేజు రూ.40గా,రూ.20 దస్తావేజు రూ.60గా,రూ.50 దస్తావేజు రూ.100గా,రూ.100 దస్తావేజును రూ.200గా

విక్రయాలు చేపడుతునట్లు సమాచారం. ప్రజలు ఎందుకు అధికంగా వసూళ్ళు చేస్తున్నారని ప్రశ్నిస్తే మా వద్ద ఇంతే మీకు కావాలంటే తీసుకో లేకుంటే ఇంతకన్నా అధిక ధరలకు మా వద్ద తీసుకునేందుకు అవసరమున్న వారు వస్తారని తెలపడం వీరి బరితెగింపుకు నిదర్శనం.

సబ్ రిజిష్టర్ కార్యాలయం సకాలంలో అందని దస్తావేజులు:

పలమనేరు సబ్ రిజిష్టరు కార్యాలయంలో సకాలంలో నాన్ జుడిషియల్ దస్తావేజులు ప్రజలకు అందకపోవడంతో కొందరు దస్తావేజు విక్రయదారులు వారి చేతివాటాన్ని చూపుతున్నారు. పలమనేరు సబ్ రిజిష్టరు కార్యాలయం ఎప్పుడు రిజిస్టేషన్ల ప్రక్రియలో సిబ్బంది ఉండడంతో ప్రజలకు దస్తావేజులు సకాలంలో అందడం లేదు. ఒక వేళ్ల దస్తావేజు కావలని ఎవరైన వెళితే సాయంత్రం రావాలని తెలపడంతో ప్రజలు సమీపంలోని దస్తావేజు విక్రయదారుల వద్ద తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇదే అదునుగా కొందరు దస్తావేజు విక్రయదారులు అధిక ధరలకు విక్రయిస్తు ప్రజల జోబులకు చిల్లులు వేస్తున్నారు.

పట్టనట్లు వ్యవహరిస్తున్న సంబంధిత శాఖ అధికారులు:

పలమనేరులో నియంత్రణ లేకుండా కొంత మంది దస్తావేజులను అక్రమంగా అధిక ధరలకు విక్రయిస్తునప్పటికి సంబంధిత శాఖ అధికారులు వారికి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. సకాలంలో స్థానిక సబ్ రిజిష్టర్ కార్యాలయంలో దస్తావేజులు అందకపోవడంతో మరో అవకాశం లేక ప్రజలు దస్తావేజు విక్రయదారుల వద్ద కొనుగోలు చేయాల్సి వస్తుంది. ఈ క్రమంలో అధికారుల పర్యవేక్షణ,నియంత్రణ లేకపోవడంతో విక్రయదారులు చెప్పిన మేరకు దస్తావేజులకు ప్రజలు నగదు చెల్లించి తీసుకోవలసి వస్తుంది. ఇప్పటికైన సంబంధిత శాఖ అధికారులు స్పందించి పలమనేరులో ఉన్న దస్తావేజు విక్రయదారుల దుకాణాల వద్ద ధరల నియంత్రణ పట్టికను ఏర్పాటు చేయాలని, అక్రమంగా విక్రయిస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

బ్రహ్మాండంగా గంగమ్మజాతర జరిపిస్తాం

-ఆలయం అభివృద్ధికి శక్తివంచనలేకుండా కృషి
-టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు

తిరుపతికార్పొరేషన్,మార్చి 22ప్రభాతవార్త: తాతయ్యగుంట గంగమ్మ జాతరను బ్రహ్మాండంగా జరిపిస్తామని, అమ్మవారి ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధిచేస్తామని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు తెలిపారు. ఆలయ అభివృద్ధిపనులకు అవసరమైన 14కోట్ల రూపాయలు నిధులు మంజూరుచేయడానికి కృషి చేస్తామని, ఈ విషయంగా సోమవారం జరిగే బోర్డు సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. శనివారం ఉదయం తొలిసారిగా ఆయన తాతయ్యగుంట గంగమ్మ ఆలయాన్ని సందర్శించారు. తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి, శాంతారాం, గంగమ్మగుడి మాజీ ఛైర్మన్, నగరపాలకసంస్థ డిప్యూటీ మేయర్ ఆరిఫ్ మునికృష్ణ, టిటిడి సిఇ సత్యనారాయణ,బిజెపి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ ఛైర్మన్‌కు స్వాగతం పలికారు.

ఫేక్ స్టాక్ మార్కెట్లో భారీ పెట్టుబడి..

....మోసపోయిన సాయినగర్ మహిళ

తిరుపతిరూరల్, మార్చి22 ప్రభాతవార్త:

వాట్సప్ గ్రూపులలో లింకుల ద్వారా వచ్చిన ఫేక్ స్టాక్ మార్కెట్ కంపెనీలో రూ.55,85000 లక్షల రుపాయాలు పెటుబడిపెట్టి దారుణంగా మోసపోయిన ఘటన తిరుపతిరూరల్ సాయినగర్ గ్రామ పంచాయతీలో చోటు చేసుకుంది. తిరుపతిరూరల్ పోలీసుస్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ చిన్నగొవిందు అందించిన వివరాలు మేరకు... తిరుపతిరూరల్ మండలం సాయినగర్, టెలిఫోన్ కాలనీకి చెందిన ఒక కాంట్రాక్టు టీచర్ రూ.55,85000 లక్షల రుపాయాలు స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టి, భారీగా మోసపోయింది. బాధితురాలు బంగారం తాకట్టుపెట్టడంతో పాటు మరీ అప్పులు తెచ్చి భారీగా ఫేక్ స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టింది. కొన్ని రోజులు అనంతరం వాట్సప్ గ్రూపులు క్లోజ్ చేయబడటంతో నాటు నిర్వాహకులు అందుబాటులో లేకుండా పోయారు. మోసానికి గురైన బాధిత మహిళ సైబర్ క్రైమ్ 1930నెంబర్‌కు కాల్ చేసి, ఫిర్యాదు చేసింది. తిరుపతిరూరల్ పోలీసుస్టేషన్ సిబ్బంది ప్రాథమిక ధర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. పోలీసులు వాట్సప్ గ్రూపులు, బ్యాంకు ఖాతాలు, కాల్ రికార్డులు పరిశీలిస్తున్నారు. ప్రజలు ఆర్థిక మోసాల నుండి అప్రమత్తంగా ఉండాలని, అధిక లాభాలు వస్తాయని, మోసగాళ్ల మాటలు నమ్మి, అనుమానాస్పద లావాదేవీలు చేయొద్దని తిరుపతిరూరల్ పోలీసులు హెచ్చరించారు. త్వరలో నిందితులను గుర్తించి, బాధిత మహిళకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఎవరైన మోసపోతే తక్షణమే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

చిత్తూరు జిల్లాలో 12మంది ఎస్సైల బదిలీలు

కుప్పం, మార్చి 22 ప్రభాతవార్త

చిత్తూరు జిల్లాలో పనిచేస్తున్న 12మంది ఎస్సైలను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఉత్తర్వులు జారీ చేశారు. చిత్తూరు విఆర్‌లో ఉన్న ఎస్సై ఎర్రిస్వామిని చిత్తూరు 1టౌన్ యుపిఎస్‌కుబదిలీ చేశారు. అలాగే విఆర్‌లో ఉన్న ఎస్సై వెంకటరమణను చిత్తూరు 2టౌన్ యుపిఎస్‌కు, చిత్తూరు 2టౌన్ యుపిఎస్‌లో పనిచేస్తున్న ప్రసాద్‌ను బంగారుపాళ్యం యుపిఎస్‌కు బదిలీ చేశారు. అలాగే చిత్తూరు విఆర్‌లో ఉన్న తులసన్నను చిత్తూరు సిసిఎస్, పలమనేరు యుపిఎస్‌లో ఉన్న సహదేవిని చిత్తూరు పిసిఆర్‌కు బదిలీ చేశారు. అలాగే చిత్తూరు విఆర్‌లో ఉన్న రామచంద్రయ్యను పెనుమూరు, విఆర్‌లో ఉన్న విజయ నాయక్‌ను నగరి, విఆర్‌లో ఉన్న వెంకటనారాయణను ఎన్ఆర్‌పేట, విఆర్‌లో ఉన్న రంగను విజయపురం పోలీస్‌స్టేషన్లకు బదిలీ చేశారు. అలాగే చిత్తూరు డిటిసిలో ఉన్న బలరామయ్యను చిత్తూరు డిటిసి, విఆర్‌లో ఉన్న వెంకటరమణను పు ంగనూరు, విఆర్‌లో ఉన్న ధనుంజయరెడ్డిని ప ంజాణి పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు.

వైసిపి మద్దతుదారుడిలా ఆలయ ఉద్యోగి ఆగ్రహం:

గంగమ్మఆలయంలో అభివృద్ధిపనుల పర్యవేక్షణ, నిధులు విడుదల కోసం శనివారం ఉదయం గంగమ్మ ఆలయానికి టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు ,ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు,అధికారులు విచ్చేశారు. ఇక్కడ ఆలయంలో వైసిపి మద్దతుదారుడు మురళీ అనే ఉద్యోగి దీన్ని నిరసిస్తూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం గంగమ్మ ఆలయ అభివృద్ధిని విస్మరించిందని, ఈ పనులు పూర్తికావాల్సి ఉన్నా పట్టించుకోలేదని మండిపడ్డారు. ఉద్యోగి అని కూడా మరచిపోయి వైసిపి మద్దతుదారుడిలా వ్యవహరించడంతో ఛైర్మన్ నాయుడు, ఎమ్మెల్యే ఖంగుతిన్నారు. గత వైసిపి అరచాకాలను ఉద్యోగులు కూడా అలవరచుకున్నారని కూటమి నేతలు ఆవేదన చెందారు.

ప్రశాంత వాతావరణంలో జాతర నిర్వహిస్తాం

- జాతర ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఏఎస్పి రవిమనోహర ఆచారి, డిఎస్పి గీత

4లో

అన్నదాతలను ధగా చేస్తున్న దళారులు

-నాశిరకం వేరుశనగ విత్తనాలు జోరుగా విక్రయాలు..

వెంకటగిరిరూరల్ మార్చి 22 ప్రభాతవార్త:

ప్రస్తుతం సీజన్ రైతులు వేరుశనగ సాగుపై ముమ్మరంగా మొట్ట భూముల్లో దుక్కులు దున్ని సాగుకు సమాయత్తం అవుతున్నారు. అయితే మేలు రకం వేరుశనగ విత్తనాలు అందుబాటు లేకపోవడంతో దాళారులు అధిక ధరలకు విక్రయించిన వారి వద్దనే కోసుగోలు చేయక తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్తా ధర 2700 రూపాయుల నుంచి 3000 వేలు వరకు విక్రయిస్తున్నారు. అంతే కాదు రైతులకు శాంపిల్ చూపించే వేరుశనగ విత్తనాలు మాత్రం బాగుంటాయి. అయితే తీరా కోసుగోలు చేసి ఇళ్ళకు తీసుకోని వెళ్ళి చూస్తే అవి నాశిరకం విత్తనాలు దీంతో దళారుల చేతిలో రైతులు ధగా పడుతున్నారు. వెంకటగిరిలో సుమారు 10కి పైగా వేరుశనగ విత్తనాలు విక్రయించే కేంద్రాలను దళారులు ఏర్పాటు చేసినట్లు రైతులు చెబుతున్నారు. మేలు రకం విత్తనాలు దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతూ దళారులు విక్రయించే నాశిరకం విత్తనాలనే అధికరేటులకు కోసుగోలుచేసే దుస్థితీ నెలకొందని వాపోతున్నారు.

విద్యార్థులకు మాతృభాషపై

పట్టు అవసరం

-ఆర్ జెడి శ్యామ్యూల్

తిరుపతి విద్య మార్చి 22 ప్రభాత వార్త

విద్యార్థులకు ప్రాథమిక విద్య నుంచే మాతృభాషపై పట్టు అవసరం అని విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్ జెడి) శ్యామ్యూల్ తెలిపారు. భాస్కర్ రాజు ఎడ్యుకేషనల్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 30 రోజుల తెలుగు రీడింగ్ ఛాలెంజ్ కార్యక్రమం శనివారం ముగిసింది. స్థానిక సంజయ్ గాంధీ కాలనీలోని ఎంసియుపి స్కూల్లో జరిగిన ముగింపు కార్యక్రమానికి ఆర్జెడి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధి అనేది రీడింగ్ రైటింగ్ ద్వారానే సాధ్యమన్నారు. తెలుగులో తప్పులు లేకుండా చదవడం అవసరమని, మాతృభాషలో పట్టు సాధిస్తే, ఉన్నత శిఖరాల చేరుకోవచ్చు అన్నారు. విద్యార్థికి ప్రాథమిక దశలో కనీస సామర్థం అవసరం అన్నారు. ఇందుకు ప్రైమరీ స్కూల్స్ చాలా కీలకంగా వ్యవహరించాలని సూచించారు. ప్రస్తుతం విద్యార్థులు పరీక్షలలో తప్పులు లేకుండా రాయడం సాధ్యం కావడం లేదని, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 60 నుంచి 70 శాతం మంది, తప్పులు లేకుండా రాయడం చదవడం చేస్తున్నారని, మిగిలిన 30 నుంచి 40 శాతం మంది విద్యార్థులు బాగా వెనకబడి ఉన్నారు అన్నారు. వారిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. డీఈఓ కేవన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు తెలుగు వచ్చన్న బాగా వచ్చేలా కృషి చేసిన భాస్కర్ రాజుకు అభినందనలు తెలిపారు. మాతృభాష తెలుగులో రాయడం చదవడం విద్యార్థులకు చాలా కీలకమని అన్నారు. భాస్కర్ రాజు ఎడ్యుకేషనల్ హాస్పిటల్ అండ్ రీచార్జి సెంటర్ వ్యవస్థాపకులు సంగ రాజు భాస్కరాజు మాట్లాడుతూ పిల్లలు ఏదైనా అలవాటు చేస్తే చదవగలరని, కానీ ఫార్వర్డ్ బ్యాక్ వర్డ్ శిక్షణ ఇస్తున్నామని, ఈ పద్ధతి ద్వారా పిల్లలు ప్రతి అక్షరాన్ని నిజంగా గమనిస్తారని, ఈ పద్ధతి ద్వారా పిల్లలు ఆ అక్షరాన్ని దీర్ఘకాలంగా మర్చిపోరన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ బాలాజీ, ఎంఈఓ బాలాజీ నాయక్, ప్రధానోపాధ్యాయులు ధనంజయ నాయుడు, సంగ రాజు అనిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధర్మ ప్రచారం,సేవాభావం లక్ష్యంగా కంచిపీఠం ప్రచారం

శంకర్ విజయేంద్ర స్వామి

శ్రీకాళహస్తిలో మీడియాతో మాట్లాడుతున్న శంకర విజయేంద్రస్వామి

శ్రీకాళహస్తి,మార్చి 22 ప్రభాతవార్త

కంచి కామకోటి పీఠం నిత్యం ధర్మప్రచారం, సేవాభావం,అద్వైత్వ ప్రచారం లక్ష్యంగా ముందుకు సాగుతుందని కంచికామకోటి పీఠాధిపతి శంకరవిజయేంద్ర స్వామి అన్నారు. శనివారం ఆయన శ్రీకాళహస్తిలోని గంగాసదన్‌లో జరుగుతున్న హోమాలు యాగాల్లో పాల్గొన్న తరువాత మీడియాతో మాట్లాడుతూ పీఠం వ్యవస్థాపకులు జగద్గురు ఆదిశంకరాచార్యులు మొట్టమొదటగా నేపాల్ నుంచి కైలాసమానససరోవరంలలో పాదయాత్ర నిర్వహించిన తరువాత పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తికి వచ్చామన్నారు. జగద్గురు ఆదిశంకరాచార్యులు చిన్న వయస్సులో భారత దేశంలోని మూల మూలల్లో ప్రచారం జరిపారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రజలు సమన్వయంతో సంయమనంతో మెలగాలని పిలుపు నిచ్చారు. సత్యం అద్వైతంను ప్రచారం జరిపి ప్రసంశలందుకున్నారు. నాటి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి పివి నరసింహారావు స్వామి ప్రచారానికి సహకరించారు. స్వామి ఈ దివ్యక్షేత్రంలో 41 రోజుల పాటు చాతుర్మాస వ్రతాన్ని నిర్వహించారు.

లోక కళ్యాణానికే ఇక్కడ పూజలు:

నేడు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని తాను కంచి నుంచి బయలు దేరి జమ్ము కాశ్మీర్,అరుణాచలంలో పర్యటించి జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుడు వెలసిన, ఆదిశంకరాచార్యులు సందర్శించి పూజలు నిర్వహించిన దివ్యక్షేత్రానికి వచ్చామన్నారు. జ్ఞాన ప్రసూనాంబ జ్ఞానం సద్బుద్ధి కల్గించాలని, అలాగే ఆదిశంకరాచార్యులు సందర్శించిన దివ్యక్షేత్రంలో నిర్వహిస్తున్న మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని స్వామి పిలుపు నిచ్చారు. లోక కళ్యాణం కోసం తాము నిర్వహిస్తున్న విజయయాత్రలో భాగంగా శ్రీకాళహస్తిలో ఆరు రోజుల పాటు ఈ దివ్యక్షేత్రం ప్రాశస్త్యం ఇంకా పెరగాలని కోరుతూ పూజలు,యాగాలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన ప్రత్యేక యాగశాలలో ఆగమ పండితుల సారధ్యంలో విశేష హోమాలు నిర్వహించామన్నారు. ఇక స్వామి స్వయంగా త్రిపురా సుందరి సమేతచంద్రమౌళీశ్వరస్వామి ఉత్సవర్లకు అభిషేకించారు. ఈ విశేష పూజలకు భక్తులను అనుమతించారు. కైలాసగిరిలో నిత్య వేద పఠనంతో కైలాసగిరులు పులకించాయి.

విద్యార్థులు సంస్కృతి.. సంప్రదాయాలు మరువరాదు

– బిసిఎన్ గ్రూప్స్ ఛైర్మన్ బిసి నాగరాజ్

– కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్‌లో ఘనంగా సంప్రదాయ దినోత్సవం !!

కుప్పం, మార్చి 22 ప్రభాతవార్త అనాదిగా పూర్వీకుల నుంచి వస్తున్న మన సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులు మరువరాదని కుప్పం బిసిఎన్ గ్రూప్స్ ఛైర్మన్ బిసి నాగరాజ్ పేర్కొన్నారు. శనివారం కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్‌లో సంప్రదాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంప్రదాయ దినోత్సవం అనేది యువతరానికి ఎంతో కీలకమన్నారు. భారతదేశంలోని విభిన్న జాతులను ప్రతిబింబించేలా అనేక దృక్పథాలు, జీవనశైలి, సంప్రదాయాలు కలసి భిన్నత్వంలో ఏకత్వం వ్యక్తీకరించేందుకు ఇది సందర్భమన్నారు. కాలేజ్ వైస్ ఛైర్మన్ డా॥ సునీల్ రాజ్ మాట్లాడుతూ ఎత్నిక్‌డే వివిధ ప్రాంతాల చారిత్రక నాగరికత, కళలు, సంస్కృతులపై అవగాహన కల్పించుటకు వాటిని రక్షించేందుకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈసందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి ఆకట్టుకున్నారు. ఈసందర్భంగా విద్యార్థినులకు మెహందీ, వంటలు, రంగవల్లుల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. కార్యక్రమంలో కాలేజ్ సిఇఓ సాగర్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ భాస్కరన్, హెచ్‌ఓడిలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల పట్టువస్త్రాల సమర్పణ

కుప్పం, మార్చి 22 ప్రభాతవార్త కుప్పం మున్సిపల్ పరిధి డికెపల్లి గ్రామదేవత శ్రీ ప్రసన్న అగ్నిమారెమ్మ జాతర ఘనంగా జరుగుతోంది. శనివారం అమ్మవారి జాతరలో భాగంగా ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణం వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, మాజీ సర్పంచ్ డికెపల్లి మణి, కౌన్సిలర్ కస్తూరి వేలు, డికెపల్లి టిడిపి అధ్యక్షుడు డివి భాస్కర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్‌దాము, నేతలు సత్యేంద్రశేఖర్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ నీటి దినోత్సవం

కుప్పంరూరల్, మార్చి 22 ప్రభాతవార్త సిఎం చంద్రబాబునాయుడు, డిసిఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు శనివారం మండలంలోని చెక్కునత్తం పంచాయతీలో ప్రపంచ నీటి దినోత్సవంను తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి చెక్కునత్తం మణి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉపాధిహామీ పథకంలో రైతులకు నీటినిల్వ కుంట (పారంపండ్) నిర్మాణంకు ఆయన భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఎపిఓ జ్యోతి, నేతలు మునిరత్నం, తిమ్మప్ప, రాము, ఎఫ్ఎ వినోద్, కూలీలు పాల్గొన్నారు.

సైన్స్ ఒలంపియాడ్‌లో విద్యార్థులకు బంగారు పతకాలు

శాంతిపురం, మార్చి 22 ప్రభాతవార్త సైన్స్ ఒలంపియాడ్‌లో స్థానిక శ్రీ పరమహంస యోగానంద పాఠశాల విద్యార్థులు నాలుగు బంగారుపతకాలను గణిత విభాగంలో సాధించినట్లు ప్రిన్సిపాల్ ఆజాద్ హుసేన్ తెలిపారు. ఏడవ తరగతి చదువుతున్న లోక్ సుందర్, పరిణత, వినీత్, తొమ్మిదో తరగతి చదువుతున్న లిఖిత్‌కు మార్‌లు బంగారు పతకాలు సాధించారన్నారు. ఈసందర్భంగా విద్యార్థులను అభినందించి ప్రశంసా పత్రాలు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దివాకర్, పుష్పకిరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

సోమాపురంలో మంచినీటి సమస్య పరిష్కారం

శాంతిపురం, మార్చి 22 ప్రభాతవార్త మండలంలోని 64 పెద్దూరు పంచాయతీ సోమాపురంలో మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు ఎంపిడిఓ పిఆర్‌కుమార్ తెలిపారు. గ్రామంలోని బోరులో నీరు అడుగంటడంతో ప్రత్యామ్నాయంగా స్థానిక జడ్పీ హైస్కూల్ బోరునుంచి పైపులైను ఏర్పాటుచేసి నీటి సరఫరాకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రాధాకృష్ణ, కార్యదర్శి ఆదర్శ్, ఇఎ హరికృష్ణ, స్థానిక నేత మురళి పాల్గొన్నారు.

మిషన్ వాత్సల్య.. బాల్య వివాహాల నిరోధన పోస్టర్ల ఆవిష్కరణ

శాంతిపురం, మార్చి 22 ప్రభాతవార్త మహిళా శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో శనివారం మిషన్ వాత్సల్య, బాల్య వివాహాల నిరోధన పోస్టర్లను మండల కార్యాలయంలో ఎంపిడిఓ పిఆర్ కుమార్ ఆవిష్కరించారు. మండలంలో ప్రజలు ఈ అంశాలపై అవగాహన పెంచుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినులకు నగదు బహుమతి అందజేత

రామకుప్పం, మార్చి 22 ప్రభాతవార్త స్థానిక బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు అపోలో యూనివర్సిటీ నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలువగా వారికి నగదు బహుమతులు అందించారు. పాఠశాలలోతొమ్మిదోతరగతిచదువుతున్న హేమశ్రీ, సుప్రియలకు 5వేల నగదు బహుమతిని ఎస్ఎంసి ఛైర్మన్ కేశవరెడ్డి అందించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనంను ఢీకొన్న కారు - వ్యక్తి మృతి

గుడిపాల, మార్చి 22 ప్రభాతవార్త:

మండల పరిధిలోని చిత్తూరు–చెన్నై జాతీయ రహదారి గట్రాళ్లమిట్ట వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. చెన్నై వైపు నుండి చిత్తూరు వైపుకు వెళ్తున్న కారు గుడిపాల నుండి చెన్నై వైపుగా వస్తున్న ద్విచక్ర వాహనంను ఢీకొంది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంలో వస్తున్న సర్గానేషన్(58) మృతి చెందగా శేఖర్ తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాద స్థలంలో తీవ్రంగా గాయపడిన ఇద్దరిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా సర్గానేషన్ మృతి చెందాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు

ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొని ఒకరికి గాయాలు

రొంపిచెర్ల, మార్చి 22, ప్రభాతవార్త

ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొని ఒకరు తీవ్రంగా గాయపడిన సంఘటన తిరుపతి మదనపల్లి జాతీయ రహదారిలోని రొంపిచెర్ల క్రాస్ రోడ్డుకు సమీపంలో శనివారం రాత్రి జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.. తిరుపతి జిల్లా చిన్నగొట్టిగల్లు మండలం, జంగావాండ్ల పల్లి గ్రామపంచాయతీ చినిగేపల్లికి చెందిన మేస్త్రి నాగరాజ (45) చిన్నగొట్టిగల్లులో పని ముగించుకొని పనికి వచ్చిన కూలిని రొంపిచెర్ల క్రాస్ లోని ఇంటికి వదిలి వచ్చేందుకు ద్విచక్ర వాహనంలో వెళుతుండగా గాలివీడు నుంచి గూడూరు కి వెళ్తున్న లారీ గంగా ధాబా ఎదురుగా ఢీకొంది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహన దారుడు నాగరాజ తలకు బలమైన గాయం అయింది. దీంతో 108కు సమాచారం ఇవ్వడంతో రొంపిచెర్లకు చెందిన 108 వాహనంలో చికిత్స కోసం చిన్నగొట్టిగల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్కూటర్ వెనుక ఉన్న కూలీ కి ఎలాంటి గాయాలు అవలేదు. రొంపిచెర్ల పోలీసులు సంఘటన స్థలాన్ని సందర్శించి కేసును దర్యాప్తు చేస్తున్నారు.

పలమనేరు డివిజన్ విఆర్ఓల సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

పలమనేరు,మార్చి 22 ప్రభాతవార్త: పలమనేరు డివిజన్ విఆర్ఓల సంఘం ఎన్నికలలో సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకునట్లు చిత్తూరు జిల్లా ఎపిజిఇఏ అసోసియేషన్ అధ్యక్షులు బాలాజీ రెడ్డి, విఆర్ఓల సంఘం జిల్లా రాజశేఖర్ తెలిపారు. శనివారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం వద్ద జరిగిన డివిజన్ కమిటీ ఎన్నికలలో వారు మాట్లాడుతూ పలమనేరు డివిజన్ అధ్యక్షులుగా పెద్దపంజాణి విఆర్ఓ సుబ్రమణ్యం,ప్రధాన కార్యదర్శిగా ఎం.కోటూరు విఆర్ఓ వినయ్‌కుమార్,కోశాధికారిగా పెద్దపంజాణి విఆర్ఓ రాజన్న,సహాయ అధ్యక్షులుగా వి.కోట మండలం విఆర్ఓ వెంకటరావు,ఉపాధ్యక్షులుగా బైరెడ్డిపల్లె విఆర్ఓ వెంకటేష్,పుంగనూరు విఆర్ఓ అక్బర్ అల్లి,జాయింట్ సెక్రటరీగా సోమల విఆర్ఓ లోకనాదం, పెంగరగుంట విఆర్ఓ రాజేంద్ర,కొలమాసనపల్లె విఆర్ఓ గంగులమ్మ,బంగారుపాళ్యం విఆర్ఓ వెంకటరత్నం,బైరెడ్డిపల్లె విఆర్ఓ జయరాంలను ఏకగ్రీవంగా ఎనుకునట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు హనుమంతరావు, దామోదరం తదితరులు పాల్గొన్నారు.

రెండు ద్విచక్ర వాహనాలను ఢీకొన్న కారు

శ్రీరంగరాజపురం, మార్చి 22 ప్రభాతవార్త: మండల పరిధిలో చిత్తూరు–పుత్తూరు రోడ్డులో ఎస్ఆర్ పురం పోలీస్ స్టేషన్ సమీపంలో వున్న సిఆర్ పురం వద్ద శనివారం రెండు ద్విచక్ర వాహనాలను కారు ఢీకొనడంతో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల వివరాల మేరకు నాయుడుపల్లి గ్రామంకు చెందిన లక్ష్మీపతి(43) ఎస్ఆర్ పురం మండల కేంద్రం నుండి స్వగ్రామంకు వెళ్తుండగా మార్గమధ్యలో నాయుడుపల్లి వద్ద వెనుక వస్తున్న కారు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న లక్ష్మీపతిని ఢీకొని మళ్ళీ కారు అదుపు తప్పి ఎదురుగా ద్విచక్ర వాహనంపై వస్తున్న ఎస్ఆర్ పురం మహిళా పోలీస్ సునీత, ఆమె భర్త పార్థసారధిని ఢీకొంది. ఈ ప్రమాదంలో లక్ష్మీపతి, సునీత, పార్థసారధిలో తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన ముగ్గురిని ఎస్ఆర్‌పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తరలించి చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుమన్ తెలిపారు.

ఘనంగా తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవం

– ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు పిలుపు

చిత్తూరు, మార్చి 22 ప్రభాతవార్త: 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవంను ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు పిలుపునిచ్చారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం చిత్తూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృత సమావేశం జరిగింది. ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన పార్టీ సభ్యత్వ నమోదులో చిత్తూరు నియోజకవర్గం రికార్డు స్థాయిలో 6,56,023 సభ్యత్వాలు చేయడం జరిగిందన్నారు. పార్టీ సభ్యత్వం విజయవంతం చేయడానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలను ఎమ్మెల్యే ఈ సందర్భంగా అభినందించారు. ప్రభుత్వ కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో విస్తృతంగా తీసుకెళ్ళడానికి ప్రతి 60 మంది ఓటర్లకు ఒక కెఎస్ఎస్(కుటుంబ సాధికార సభ్యులు) నియమించే ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు సర్వం సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సీనియర్ తెలుగుదేశం నాయకులు చంద్రప్రకాష్ మాట్లాడుతూ చిన్న వివాదాలను స్థానిక నాయకులే కలసికట్టుగా పరిష్కరించుకోవాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారందరికి తగిన న్యాయం చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మేయర్ అముద, రాష్ట్ర తెలుగుదేశం అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్రకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్, పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, నాయకులు శశికర్‌బాబు, సుబ్రమణ్యంనాయుడు, కాజూరు రాజేష్, మేషక్, నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ విభాగాల నేతలు, తదితరులు పాల్గొన్నారు.

సంఘాల్లోని మహిళా సభ్యులకు ఆర్థిక అక్షరాస్యత అవసరం

చిత్తూరు, మార్చి 22 ప్రభాతవార్త: స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు ఆర్థిక అక్షరాస్యత ఎంతో అవసరమని డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవి పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని డిఆర్‌డిఎ సమావేశభవనంలో శనివారం స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు ఆర్థిక అక్షరాస్యతపై కమ్యునిటీ రిసోర్స్ పర్సన్లకు శనివారం ఒకరోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన డిఆర్‌డిఎ పిడి శ్రీదేవి మాట్లాడుతూ సంఘాల సభ్యులకు ఆర్థిక అక్షరాస్యత సాధించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సంఘం, సంఘంలోని సభ్యులకు ఆర్థిక ప్రణాళిక, పొదుపు అవశ్యతక ఖర్చులు చేయడం పరిపక్వ రుణాలు పొందడం, డిజిటల్ లావాదేవిలు, సామాజిక భద్రత, ఇన్సు రెన్స్ పై అవగాహన వుండాలన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతంలోని మైక్రో ఫైనాన్స్ కంపెనీలను నియంత్రించి సంఘ సభ్యులకు రక్షణ కల్పించాలన్నారు.లీడ్ బ్యాంకు మేనేజర్ హరీష్‌కుమార్, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

దివ్యాంగులకు సిఎం చంద్రబాబు అండ

– ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ – సదరం క్యాంపుకు 2504మంది హాజరు.. సర్టిఫికెట్లకు ఆన్‌లైన్‌లో నమోదు !!

కుప్పం, మార్చి 22 ప్రభాతవార్త దివ్యాంగులకు సిఎం చంద్రబాబునాయుడు అండగా ఉంటూ వారి పట్ల ప్రత్యేక చొరవ చూపుతున్నారని ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. శనివారం కుప్పం ఏరియా ఆస్పత్రిలో రెండోరోజు నిర్వహించిన మెగా సదరం క్యాంప్‌ను ఆయన పరిశీలించి అక్కడకు వచ్చిన దివ్యాంగుల సమస్యలు అడిగి తెలుసుకుని వారితో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గ ప్రజల కోసమే సిఎం చంద్రబాబునాయుడు ప్రత్యేకంగా రెండు రోజుల పాటు కుప్పంలో సదరం క్యాంపుల నిర్వహణకు ఆదేశించారన్నారు. అంగవైకల్యం, చెవుడు తదితర సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి వారిలో అర్హులకు సదరం సర్టిఫికెట్లు మంజూరుకు ఆదేశించారన్నారు. అనంతరం అర్హత పొందిన వారికి ప్రభుత్వం ప్రతినెలా ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లను మంజూరు చేస్తుందన్నారు. ఈ క్యాంపు విజయవంతం కావడం పట్ల అందులో భాగస్వాములైన ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా రెండో రోజు సదరం క్యాంప్‌కు 2504మంది హాజరయ్యారు. రెండు రోజుల పాటు జరిగిన ప్రత్యేక శిబిరంలో దాదాపు 5175మంది దివ్యాంగులు హాజరయ్యారు. కార్యక్రమాల్లో ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, కడపిడి వికాస్ మర్మత్, కమీషనర్ శ్రీనివాసరావు, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, మండల టిడిపి అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, రాష్ట్ర నేత గోపీనాథ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్‌దాము, కౌన్సిలర్లు సోమశేఖర్, జాకీర్, సెల్వరాజ్, సురేష్, నేతలు సత్యేంద్రశేఖర్, ఆర్కుగం, మంజు, కార్పోరేషన్ డైరెక్టర్ వేణుగోపాల్, మహిళా నేత భాగ్యలక్ష్మి త్రిలోక్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

ఉపాధిహామి పనులు ప్రారంభం

వెదురుకుప్పం, మార్చి 22 ప్రభాతవార్త : జాతీయ ఉపాధిహామి పథకం పనులు శనివారం తెలుగు దేశం పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగపు ప్రధాన కార్యదర్శి మునిచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. మండలంలోని ఇనాంకోత్తూరు పంచాయితీ పరిధిలో ఫారం ఫండ్ పనులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కూలీలకు పనులు కల్పించే లక్ష్యంగా పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఉపాధి కూలీలు పనులను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. వేసవి ఎండల తీవ్రత అధికంగా ఉంది కావున అధికారులు ఉపాధి పనులు చేపట్టిన ప్రాంతంలో ప్రాథమిక చికిత్స కిట్టు, నీడ ఏర్పాటు, మంచినీటి వసతి తదితర సదుపాయాలు కల్పించాలని చూచించారు. అలాగే పనులకు వెళ్ళువారు ఉదయం ముందుగా పనులకు వెళ్ళి ఎండ తీవ్రతను బట్టి పనులు ముగించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎపివో ఇందు, ఫీల్డ్ అసిస్టెంట్ ధనమ్మ,నాయకులు ధర్మా రెడ్డి, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులోకి సై టీబీ పరీక్ష

సదుం, మార్చి 22, ప్రభాతవార్త

ప్రపంచాన్ని వణికిస్తున్న క్షయ వ్యాధిని నిర్ధారించడానికి సై టీబీ (లేటెంట్ టీబీ నిర్ధారణ పరీక్ష) అనే అధునాతన పరీక్షా విధానం సదుం పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉందని టీబీ సూపర్వైజర్ లక్ష్మీపతి, వైద్యాధికారి డాక్టర్ పుష్ప కుమారిలు తెలియజేశారు. శనివారం సిహెచ్ లో జరిగిన కార్యక్రమంలో టీబీ వ్యాధి గురించి ప్రజలకి అవగాహన కల్పించారు. ఈ వ్యాధి నిర్ధారణ కోసం ఆర్టిపిసిఆర్ పరీక్ష అందుబాటులో ఉందని తెలియజేశారు. టీబీ వ్యాధి లక్షణాలు ఒక వారం నుంచి దగ్గు దగ్గుతోపాటు రక్తంతో కూడిన గల్ల పడడం, తరచూ జ్వరం రావడం బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం చాతిలో నొప్పి రావడం, చెమటలు పట్టడం ఈ లక్షణాలు ఎవరికైనా ఉంటే దగ్గరలోని ఆరోగ్య కేంద్రంలో గళ్ళ పరీక్ష చేసుకొనవలెనని చెప్పారు.వ్యాధి నిర్ధారణ మరియు చికిత్స పూర్తిగా ఉచితం, చికిత్స కాలంలో రోగి పౌష్టికాహారం కోసం ఒక నెలకి వారి యొక్క బ్యాంకు అకౌంట్ లో వెయ్యి రూపాయలు జమ చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు భార్గవి, సోమేశ్వర్ రెడ్డి, లాబ్ టెక్నీషియన్ జహీరాబేగం, ఐ సి టి సి కౌన్సిలర్ బాలాజీ, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

సదంలో గంగ జాతర ప్రారంభం

సదుం, మార్చి 22, ప్రభాతవార్త

సదుం మండలంలో శుక్రవారం నుంచి గంగ జాతరలు ప్రారంభమైనాయి. ప్రతి ఏటా ఉగాదికి ముందు వచ్చే ఆది సోమవారాల్లో ఇక్కడ గంగ జాతర జరుగుతుంది. ఇందులో భాగంగా శుక్రవారం నుంచి పట్టణంలో బలి పశువును ఊరేగిస్తున్నారు. ఇంటింటి వద్ద దున్నపోతుకు పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అదేవిధంగా ఆదివారం రాత్రి పాలమంద, రెడ్డివారిపల్లె, బూరగమంద, గాండ్ల పల్లె గ్రామాల్లో గంగ జాతరలు నిర్వహిస్తారు. సదుంలోని నడివీధిలో గంగమ్మను ప్రతిష్టించి సోమవారం తెల్లవారు జాము నుంచి రాత్రి వరకు అమ్మవారికి పూజ నిర్వహిస్తారు. అనంతరం స్థానిక కుమారుని ఒడ్డుచెరువులో నిమజ్జనం చేస్తారు.

వచ్చే వేసవి కల్లా ప్రతి ఇంటికి నీటి సరఫరా

చిత్తూరురూరల్, మార్చి 22 ప్రభాతవార్త:

ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు నగరంలోని 50 వార్డుల పరిధిలో ప్రతి ఇంటికి నీటి సరఫరా చేస్తా మని, ఇందుకు అవసరమైన పనులు వేగంగా జరుగు తున్నాయని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తెలి పారు. శనివారం నగరపరిధిలోని దుర్గానగర్ కాలనీ నందు తెలుగుయువత అధికార ప్రతినిధి వరుణ్ ఏర్పాటుచేసిన ఉచిత నీటిసరఫరా ట్యాంకర్‌ను ఆయన ప్రారంభించారు. మొదటిసారి అసెంబ్లీలో అడవిపల్లి నుంచి పైన్ లైన్ ఏర్పాటుచేసి చిత్తూరుకు నీటిసరఫరా చేయాలని ప్రస్తావించడం జరిగిందనీ, ముఖ్యమంత్రి వెంటనే స్పందించి నీటి కేటాయింపులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారనీ, కలెక్టర్ సైతం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పనులను పర్యవేక్షిస్తున్నారన్నారు. వచ్చే వేసవి కల్లా ప్రతి ఇంటికి నీటి సరఫరా చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ అముద, చుడా చైర్మెన్ కఠారి హేమలత, తెలుగు యువత అధికార ప్రతినిధి వరుణ్, తెదేపా సీనియర్ నాయకులు చంద్రప్రకాష్, అశోక్, చిట్టిబాబు, బిజెపి నాయకులు అట్లూరిశ్రీనివాసులు, వార్డు ఇన్‌ఛార్జీలు, మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

రైతులు పొలాల్లో ఇంకుడు కుంటలు ఏర్పాటు చేయండి

చిత్తూరురూరల్, మార్చి 22 ప్రభాతవార్త:

రైతులు తమ పొలాల్లో వీవైనంత వరకు ఇంకుడు కుంటలను తవ్వుకోవాలనీ, నీటి సంరక్షణకు ప్రతి ఒక్కరు అధిక ప్రాధా న్యత ఇవ్వాలని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పేర్కొన్నారు. శనివారం ప్రపంచ జలదినోత్సవం పురస్కరించుకొని చిత్తూరు రూరల్‌మండలం తాళంబేడు గ్రామపంచాయతీ తెల్లగుండ్లవలస గ్రామంలో ఉపాధిహామి పథకంలో భాగంగా పంట సంజీవని ఇంకుడు గుంతల తవ్వకాన్ని ప్రారంభించారు. వర్షపు నీటిని సంరక్షించుకోవడం ద్వారా సాగునీటికి కొరత లేకుండా చూడాలనీ, రైతులు బాగుంటేనే సమాజం బాగుంటుందనీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి రైతులకు ఉపయో గకరమైన అనేక పథకాలను అమలు చేస్తున్నారన్నారు. గ్రామాల్లో రోడ్ల అభివృద్ధికి ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను కలసి విన్నవించడం జరిగిందనీ, ఆయన సానుకూలంగా స్పందించారన్నారు.డ్వామా పిడి రవికుమార్, ఏపిడి సుబ్రమణ్యం, మండల స్థాయి అధికారులు, సీనియర్ నాయకులు చంద్రప్రకాష్, మండల పార్టీ అధ్యక్షుడు శశికర్‌బాబు, నాయకులు హరిబాబు, జగదీశ్వరనాయుడు, మేషక్, మోహన్‌రాజ్, సర్పంచులు, ఎంపిటిసిలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకంలో నీటి సంరక్షణకు అధిక ప్రాధాన్యత

కల్లూరు, మార్చి 22, ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకంలో నీటి సంరక్షణకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని జూనియర్ ఇంజనీర్ కృష్ణ, టెక్నికల్ అసిస్టెంట్ జ్యోతి రెడ్డి అన్నారు. చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం మతుకువారిపల్లి చల్లావారిపల్లిలో శనివారం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా నీటి కుంటల త్రవ్వకం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో విరివిగా నీటి కుంటలను మంజూరు చేస్తున్నారని, రైతులకు పండ్ల తోట పెంపకం కోసం నిధులు మంజూరు చేస్తున్నారని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం నీటి కుంటల వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు, కూలీలు పాల్గొన్నారు.

ఆర్.సి పురం ఎస్ హెచ్‌వోగా ట్రైనీ ఐపీఎస్ హేమంత్

రామచంద్రాపురం, మార్చి 22 ప్రభాతవార్త ః

రామచంద్రాపురం మండలం పోలీస్టేషన్ ఎస్ హెచ్‌వోగా ట్రైనీ ఐపీఎస్ హేమంత్‌కు తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. చంద్రగిరి ఎస్సై రవీంద్ర నాయక్ ఆర్.సి పురం మండల పోలీస్టేషన్ ఇంచార్జి ఎస్సైగా బాధ్యతలు అప్పగించారు. మండల పోలీస్టేషన్‌లో ఎస్సైగా పనిచేస్తున్న ఈ రామాంజనేయులు తిరుపతి రూరల్ పోలీస్టేషన్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న సుధాకర్‌రెడ్డి విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందున వీఆర్‌కు బదిలీ చేశారు. ట్రైనీ ఐపీఎస్ బొడ్డు హేమంత్ మూడు నెలల పాటు ఎస్‌హెచ్‌వోగా వ్యవహరించనున్నారు.

పోలీసులను చులకనగా చూడొద్దు

స్పెషల్ పోలీస్ స్టేట్ సెక్రటరీ ధర్మచందు

తిరుపతి కార్పొరేషన్, మార్చి 22, ప్రభాతవార్త

సమాజంలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వండి..కంచి స్వామి

-కంచి స్వామిని కలసిన ఎస్సీ వీనాయుడు

శ్రీకాళహస్తి, మార్చి 22 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి క్షేత్రంలో బసచేసి విశేష హోమాలు పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తున్న కంచి పీఠాధిపతులు శ్రీశంకర విజయేంద్ర సరస్వతీని శ్రీకాళహస్తీశ్వరాలయ ఆగమ వేదపండితులు కలసి వేద ఆశీర్వచనం చేశారు. పలువురు భక్తులు కంచి పీఠాధిపతిని దర్శించుకుని ఆశీర్వాదం పొందారు. భక్తులు స్వామి ఆప్యాయంగా పలకరిస్తూ బిడ్డలను ఉన్నతంగా చదివించుకోవాలని సూచించారు. కంచి పీఠాధిపతి శ్రీశంకర విజయేంద్ర సరస్వతీని కలుసుకుని పరిచయం చేసుకున్నారు మాజీ ఎంఎల్ఏ ఎస్సీ వీనాయుడు, అనతరం పీఠాధిపతికి ఆలయ వేదపండితుల వేద ఆశీర్వచనం చేసి పుష్పమాలలు సమర్పించారు. శనివారం ఎస్సీవినాయుడు కలిశారు. ఎస్సీ వీతో మాట్లాడుతూ నేడు సమాజంలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్వామి అభిప్రాయపడ్డారు. ఆధ్యాత్మిక వాది అయిన ఎస్సీ వీనాయుడు శనివారం రాత్రి స్వామిని కలిశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గతంలో పీఠాధిపతి శ్రీకాళహస్తిలో వైద్యకళాశాల ఏర్పాటుకు పరిశీలించారు. ఏకారణంతో అమలు జరగలేదని చెప్పినపుడు స్వామి స్పందిస్తూనేడు తన విజయయాత్ర సమాజాన్ని చైతన్య పరచేందుకు అని తెలుగు ప్రజలు విద్యారంగంలో రాణించాలని వైద్యరంగం పట్ల శ్రద్ధ చూపాలని అభిప్రాయపడ్డారు. అనంతరం స్వామివారికి ఎస్సీ వీనాయుడు ధన్యవాదాలు తెలిపారు.

సెలవు దినాల్లో ప్రత్యేక కౌంటర్లు

శ్రీకాళహస్తి, మార్చి 22 ప్రభాతవార్త శ్రీకాళహస్తి మున్సిపాలిటికి ప్రజలు చెల్లించాల్సిన పన్నులను సెలవు దినాల్లో కూడా ప్రత్యేక కౌంటర్‌లను మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ బి.యస్ గిరికుమార్ శనివారం తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరం చెల్లించాల్సిన ఇంటి పన్నులు,కొళాయి పన్నుల ఖాళీ జాగా పన్నులు, డిఅండ్ఓ ట్రేడ్‌లైసెన్సు ఆక్రమణ పన్నులు ప్రకటన పన్నులు వెంటనే చెల్లించాలని పట్టణాభివృద్ధికి సహకరించాలన్నారు. ఆదివారం మరియు సెలవు దినాల్లో పన్ను చెల్లింపుదారుల సౌకర్యార్థం ఏర్పాటు చేసామన్నారు. ఉదయం 7 నుంచి రాత్రి 9గటల వరకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఒక వేళ ఎవరైనా పన్నులు చెల్లించని ఎడల విద్యుత్‌శాఖ వారి ద్వారా మీ ఇంటి కరెంటు కనెక్షన్లు తొలగించబడుతుంది కమిషనర్ వివరించారు. పన్నులు చెల్లించని వారి పట్ల చట్టపరిధిలో చర్యలు తతీసుకోబడుతుందని వివరించారు. పరిపాలనలో ప్రజలు సహకరించాలన్నారు.

శనీశ్వరస్వామికి తైలాభిషేకం-పాల్గొన్న అశేష భక్తజనం

శ్రీకాళహస్తి, మార్చి 22 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరస్వామికి శనివారం ఉదయం నుంచి ప్రత్యేక అభిషేకాలు అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో ఒక్కొక్క దేవునికి ఒక్కొక్కరోజు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితిగా వస్తుంది. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వారాంతంలో భక్తుల రద్దీ పెరుగుతుంది. నాలుగైదు రోజులుగా భక్తుల్లేక వెల వెల లాడిన ఆలయానికి భక్తుల కళ వచ్చింది. ఈ నేపథ్యంలో శనివారం ఆలయంలో విపరీతమైన రద్దీ ఏర్పడింది. ముఖ్యంగా శనీశ్వరాభిషేకాలకు భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. శనివారం ఉదయం నుంచి ఆలయంలో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. కాలసర్పదోష నివారణ పూజలకు భక్తులుక్యూకట్టారు. ఉదయం నుంచి భక్తుల రద్దీ తో పాటు రాహుకాల సమయంలో శనీశ్వరాభిషేకాలకు కదలి వచ్చారు. సాధారణంగా ఏ ఆలయంలో కూడా శనీశ్వరునికి విగ్రహం లేదు. కానీ దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనీశ్వరునికి విగ్రహాన్ని ఏర్పాటు చేయటమే కాకుండా బంగారు, వెండి ఉరువులు తయారు చేయించారు. శనివారం నాడు ఇక్కడ రాహుకాల సమయంలో అభిషేకాలు జరిపించుకోవటానికి హాజరౌతున్నారు. ముఖ్యంగా శనీశ్వరస్వామికి తైలాభిషేకం నిర్వహించుకోవడానికి అశేష సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

పరశురామేశ్వరుని అన్నదానికి రూ.లక్ష విరాళం

శ్రీకాళహస్తిరూరల్, మార్చి 22 ప్రభాతవార్త ఏర్పేడు మండలంలోని గుడిమల్లం గ్రామంలో వెలసిన ప్రపంచ ప్రసిద్ధిచెందిన పరశురామేశ్వరాలయంలో వెలసిన స్వామివారిని గుడిమల్లం గ్రామస్తులు పురుషోత్తం శెట్టి ఆయన కుమారులు కె.నిరంజన్‌శెట్టి అన్నదానానికి రూ.లక్ష విరాళం ఇచ్చి రాజపోషకులు అయినారు. వారికి స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందించారు. ఆలయంలో జరిగే నిత్యాన్నదానానికి తమవంతు సాయంగా విరాళాన్ని అందించామన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఆలయ మాజీ ఛైర్మన్ బత్తగిరినాయుడు, కార్యనిర్వహణ అధికారి మరియు అర్చకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో నిరంజన్‌శెట్టి కుటుంబసభ్యులు, ఆలయాధికారులు పాల్గొన్నారు.

బంగారమ్మ ఆలయానికి కుంభాభిషేకం నిర్వహించండి

.తొట్టంబేడు, మార్చి 22 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధ ఆలయంగా పిచ్చాటూరు మార్గంలో వెలసి ఉన్న బంగారమ్మ కాలనీ నిర్మాణం జరిగి 13 సంవత్సరాలు అయ్యిందని ఆలయం కూడా జీర్ణోద్ధరణ పనులు జరిపించి ఆలయ కుంభాభిషేకం నిర్వహించాల్సిందిగా శాసనసభ్యులు బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి, శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఓ టి.బాపిరెడ్డిలకు కాలనీ వాసులు వినతిపత్రాలు ఇచ్చారు. బంగారమ్మ కాలనీ అభివృద్ధిసేవా సంఘం అభ్యర్థన మేరకు శ్రీకాళహస్తీశ్వరస్వామి కార్యనిర్వహణాధికారిని పనులు పూర్తి చేయాలని ఆదేశించి ఉన్నారు. త్వరలోనే ఆలయాన్ని పరిశీలించి కుంభాభిషేకానికి ఏర్పాట్లుచేస్తామని ఇఓ కాలనీ వాసులకు తెలిపారు. కార్యక్రమంలో బంగారమ్మ కాలనీ అధ్యక్షుడు నూతలపాటి వనమాలనాయుడు, ఉపాధ్యక్షుడు మేరాల మనోహర్, ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసులు, కోశాధికారి పి.మాధవయ్య, పి.లీలామోహన్, ఆర్.గోపాల్‌యాదవ్, సి.గోవిందస్వామిరెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, తదితర్లులు పాల్గొన్నారు.

బంగారమ్మ కాలనీలో డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయండి

.తొట్టంబేడు, మార్చి 22 ప్రభాతవార్త

పట్టణానికి సమీపంలోని బంగారమ్మ కాలనీ అభివృద్ధి సేవా సంఘం అధ్యక్షులు నూతనపాటి వనమాలినాయుడు , ఉపాధ్యక్షులు మేరాలమనోహర్, ప్రధాన కార్యదర్శికె.శ్రీనివాసులు, కోశాధికారి పి.మాధవయ్య, కార్యవర్గ సభ్యులు, సభ్యులు అందరు కలి శనివారం శ్రీకాళహస్తి, తొట్టంబేడు పంచాయతీఅధికారులకు , రెవెన్యూ అధికారులకు తమ కాలనీలో డ్రైనేజీ కాలువలు నిర్మించాలని వినత్రాలను అందించారు. అలాగే బోరు వేయడానికి స్థలం చూపాలని తెలిపారు. కాలనీలో ప్రజలు దశాబ్దాలకాలంగా నివాసం ఉంటున్నా మౌళిక వసతులు కల్పించడంతో అధికారులు విఫలమైనారని తఎలిపారు. ఈదులగుంట చెరువు ఆనుకుని ప్రభుత్వ భూమి ద్వారా తీసుకున్న కన్నలి కాలువకు కలపవచ్చని కానీ ఆస్థలంను కొందరు ఆక్రమించుకున్నారని తెలిపారు. కాలువ వెళ్ళేందుకు స్థలం చూపినా పంచాయతీ సిబ్బంది మురుగునీటి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శులు వెంటనే మురుగునీరు వెళ్ళేందుకు సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించాలన్నారు

అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

తొట్టంబేడు, మార్చి 22 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి ఆర్టీసి కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి శ్రీకాళహస్తి ఎంఆర్‌పిఎస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా 30ఏళ్ళ సుధీర్ఘపోరాటంతో ఎస్సీ వర్గీకరణను సాధించిన మందకృష్ణమాదిగకు కృతజ్ఞతలు తెలిపారు. అంబేద్కర్ మరియు మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం కేక్‌కటచేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈసందర్భంగా తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు ఇర్లరాజ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణలో ముఖ్యపాత్ర పోషించిన దేశ ప్రధాని నరేంద్రమోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్ర బాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ, పట్టణ ఎంఆర్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వ్యక్తి నారాలోకేష్

.తొట్టంబేడు, మార్చి 22 ప్రభాతవార్త

విద్యార్థులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వ్యక్తి విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ఒక్కరే అని గత ప్రభుత్వ సిఎం జగన్‌రెడ్డిలా మాట తప్పి మడమ తిపేరకం కాదని కోబాకు లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో విద్యార్థులు నారాలోకేష్ ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలను చెల్లిస్తామని భరోసా ఇచ్చారని ఎన్ని ఆర్థిక కష్టాలు ఉన్నా జగన్ చెల్లించలేని ఫీజులను విడతల వారీగా చెల్లిస్తామని హామీ ఇచ్చిన మంత్రి లోకేష్ ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమాలు కొనసాగించే ప్రజాస్వామ్య స్ఫూర్తిని మీ విద్యంసపాలనతో బ్రేక్ వేసిన వ్యక్తినారాలోకేష్ అన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వం బకాయిలు తాము ఎందుకు చెల్లించాలని మొండికేశారు. టిడిపి హయాంలో ప్రారంభమైన అభివృద్ధి పనులను నిలపివేశారు. మరికొన్ని ధ్వంసం చేశారని తెలిపారు. ఇప్పటికీ ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు రూ.788కోట్లు విడుదల చేస్తాం, ఆర్థిక ఇబ్బందులు ఉన్నా బకాయిలు ఆర్థికభారంగా మారినా చివరి రూపాయలు వరకు చెల్లించడం విద్యార్థులు, తల్లిదండ్రులపై ఎలాంటి ఒత్తిడి లేకుండా చేయడమే చదువుకోవాలని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాట నిలబెట్టకుంటూ ఇప్పటికి రూ.1388కోట్లు చెల్లించారని త్వరలోనే మరో రూ.400 కోట్లు విడుదలను విడతల వారీగా విడుదల చేస్తారన్నారు. విద్యార్థులు ఎవ్వరు దిగులు పడొద్దన్నారు.

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

వివిధ ఉద్యోగాలకు 77 మంది ఎంపిక కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎస్.సుకుమార్

చంద్రగిరి, మార్చి 22 ప్రభాతవార్త: చంద్రగిరి (అగరాల వద్ద గల) ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం 2024-2025 విద్యా సంవత్సరానికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకుషన్ ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎస్.సుకుమార్ తెలిపారు. వివిధ కంపెనీలు చేపట్టిన ఈ ఎంపిక ప్రక్రియలో 77 మంది విద్యార్థులు ఎంపికైనట్లు వెళ్ళడించారు. ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీ గ్రీన్‌టెక్, సెంటమ్ ఎలక్ట్రానిక్స్, టి.వి.ఎస్ ఇండియన్, కియా మోటార్స్ వంటి పరిమ్రలకు జరిగిన ఎంపికలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విద్యార్థులు 24 మంది, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్‌ఇంజినీరింగ్ విద్యార్థులు 53 మంది ఎంపికైనట్లు ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ వి.రవికుమార్ వెళ్ళడించారు. ఎంపికైన విద్యార్థులకు ముఖ్య అతిధిగా విచ్చేసిన గ్రీన్‌టెక్ ఇండస్ట్రీస్ సీనియర్ హెచ్.ఆర్.మేనేజర్ వి.నాగరాజు, ప్రిన్సిపాల్‌తో కలసి విద్యార్థులకు నియామక ఉత్తర్వులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు డాక్టర్ పి.భక్తవత్సలం, డాక్టర్ పి.నాగేంద్ర, డాక్టర్ టి.నరశింహారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బిజెపి మండల కార్యవర్గం ఎంపిక

రామచంద్రాపురం, మార్చి 22 ప్రభాతవార్త:

బిజెపి రామచంద్రాపురం మండల కార్యవర్గాన్ని మండల పార్టీ అధ్యక్షుడు నాదెళ్ళ జనార్ధన్ నాయుడు ప్రకటించారు. శనివారం రాయలచెరువు కట్ట సమీపంలోని శ్రీభవానీ శంకరాలయం వద్ద బిజెపి సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బిజెపి మండల ఉపాధ్యక్షులుగా చంధీశ్వర్ రెడ్డి, గిరిజారాణి, హరిప్రసాద్, శివశంకర్ రెడ్డి, కుమార్, భాగ్యలక్ష్మి ఎంపిక చేశారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శులుగా గోపన్న, డి.ప్రసాద్, కార్యదర్శులుగా డి.శివ, నాగరాజ, రాజశేఖర్, రమాదేవి, మౌనిక, కృష్ణమూర్తి, కోశాధికారిగా బి.రామకృష్ణారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా రోసిరెడ్డి, మునిప్రసాద్, ఢిల్లీరెడ్డి, చిరంజీవి, తేజను ఎంపిక చేశారు. మండల మహిళా మోర్చా అధ్యక్షురాలుగా ఎ.రాజేశ్వరీ, మండల సోషల్‌మీడియా కన్వీనర్‌గా ఎన్.ఢిల్లీబాబును నియమించారు.

ఎస్వియు ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ సింపోజియమ్స్

తిరుపతి విద్య మార్చి 22 ప్రభాత వార్త ఎస్వియు ఇంజనీరింగ్ కళాశాల యొక్క ఆరు విభాగాలలో విభాగల వారీగా సింపోజియమ్స్ నిర్వహించబడుతున్నవి అనీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి శ్రీనివాసులు రెడ్డి తెలియజేశారు. మార్చి నెల నందు వరుసగా ట్రిపుల్‌ఈ నందు "ఈ బ్లేజ్" పేరుతో 20,21 తారీకులలో జరిగినది. సివిల్ నందు "క్రేడర్స్" పేరుతో 21, 22 తారీకులలో, ఈసీఈ విభాగం నందు "సిగ్మయిడ్" పేరుతో 22, 23 తారీకులలో, మెకానికల్ విభాగం నందు "ఎం ఎక్స్ ప్లొర్" పేరుతో 24 , 25 తారీకులలో, కెమికల్ ఇంజనీరింగ్ నందు "కెమోస్ఫియర్" పేరుతో 26 ,27 తారీకులలో, కంప్యూటర్ సైన్స్ విభాగం నందు సైనోసార్ పేరుతో 27, 28 వరకు జరిగనున్నవని ఆయన తెలియజేశారు.

ఘనంగా జాతీయ తెలుగు ప్రజ్ఞానిధి పురస్కారాలు విజయవంతం

తిరుపతి హెల్త్, మార్చి 22 ప్రభాతవార్త : ఐఎస్‌వో గుర్తింపు పొందిన తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ అంతర్జాతీయ సీఈవో డాక్టర్ యూవీ రత్నం, అంతర్జాతీయ ప్రోగ్రామ్ కన్వీనర్ డాక్టర్ ధనాశి ఆధ్వర్యంలో పాండిచ్చేరి కేంద్ర పాలిత ప్రాంతం తమిళనాడు హోటల్ షాన్ భాగులో ఘనంగా జాతీయ తెలుగు ప్రజ్ఞానిధి పురస్కారాలు విజయవంతం జరిగాయి. వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన విశిష్ట ప్రతిభావంతులైన తెలుగు వారి కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేసేలా వంద మంది కవులు కళాకారులు సామాజిక స్పృహ కలిగిన తెలుగు తేజాలను జాతీయ తెలుగు ప్రజ్ఞానిధి పురస్కారాలతో సత్కరించడం జరిగింది. డాక్టర్ యు వి రత్నం మాట్లాడుతూ తెలుగు భాష కీర్తిని ఉనికిని కాపాడే బాధ్యతలో భాగంగా పాండిచ్చేరిలో నిర్వహిస్తున్నామని తెలిపారు. జాతీయ ప్రోగ్రామ్ కన్వీనర్ డాక్టర్ ధనాశి ఉషారాణి హ్యుమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఫీపుల్స్ డాక్టర్ ఉన్నం జ్ఞాన సుందరి దేవరపల్లి శ్రీనివాస్‌రావ్ ఏపీ హిందూ శక్తి సేవా భాస్కర్ బాబు, కర్నాటక నేషనల్ మజ్జిరియన్ యూనియన్ జెండ్రల్ సెక్రటరీ పొట్టు రామకృష్ణ అధ్యక్షులు తోట బాలకృష్ణ తోలు బొమ్మలాట కాశీ విశ్వేశ్వరరావు, సామాజిక వేత్త ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం అభినందనీయమని డాక్టర్ ధనాశి ఉషారాణి సంతోషం వ్యక్తం చేశారు.

ఫార్మాకలజీ విభాగంలో కళాశాల ప్రారంభం

తిరుపతి హెల్త్, మార్చి 22 ప్రభాతవార్త : ఎస్వీ వైద్య కళాశాల ఫార్మా కలజీ విభాగంలో ఒక రోజు కార్యశాలను అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ డాక్టర్ పీఏ చంద్రశేఖరన్ ప్రారంభించారు. ప్రిన్సిపాల్ నిరంతర వైద్య విద్యా, ఔషధ శాస్త్ర పరిశోధనల ప్రాముఖ్యత గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ డీఎస్ఎన్ మూర్తి, ఫార్మ కాలజీ విభాగ వైద్యులు, వైద్య సిబ్బంది, ఎస్వీ వైద్య కళాశాల పీఆర్వో వీర కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

పుత్తూరురూరల్, మార్చి 22 ప్రభాతవార్త: ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు పుత్తూరు విశ్రాంత భవనంలో ఉచిత నేత్ర చికిత్స శిబిరం పుత్తూరు రిటైర్డ్ పెన్షన్ వారి ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. కంరిటి సమస్య ఉన్న వారు విశ్రాంత ఉద్యోగులు, వారి బంధువులు, స్నేహితులు, ఇరుగు పొరుగు వారు ఎవరైనా వచ్చి చికిత్స పొందవచ్చన్నారు.

ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో కంప్యూటర్స్, ఎలక్ట్రానిక్స్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పుత్తూరురూరల్, మార్చి 22 ప్రభాతవార్త:

పుత్తూరు మండలం పిళ్లారిపట్టు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎస్.వి.కుమార్ ఆధ్వర్యంలో కంప్యూటర్స్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతులు సుగుణ, అమర్‌నాథ్, అధ్యాపకులు బృందం సారథ్యంలో పూర్వ విద్యార్థుల సమావేశం కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన వివిధ కళాశాల ప్రిన్సిపాల్స్ ఉషాదేవి, దేవరాజులు మాట్లాడుతూ ముందు ఉన్న కళాశాలలో కంప్యూటర్స్, ఎలక్ట్రానిక్స్ ల్యాబ్స్ లేకుండా ఇబ్బందులు పడుతూ వేరే కళాశాలలో ప్రాక్టికల్స్ నిర్వహించేవారని నూతన ప్రాంగణంలోకి ఈ కళావాలకు వచ్చిన తరువాత విద్యార్థులకు కావల్సినవి అందుబాటులోకి వచ్చాయని తెలియజేశారు. అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు పరస్పరం అనుభవాలు పంచుకుని, స్నేహ సంబందాలను మరింత బలోపేతం చేసుకున్నారు. కార్యక్రమంలో హెచ్‌వోడీస్ కిషోర్ కుమార్, వేలాయుధం, వివిధ కంపెనీల ప్రతినిధులు మహేశ్వర రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వివిధ కళాశాలలో పని చేస్తున్న అధ్యాపకులు శివరామ కృష్ణ, హరిశంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ విద్యా డిగ్రీ కళాశాలలో జాబ్ డ్రైవ్‌లో 32 మందికి ఉద్యోగాలు

పుత్తూరు రూరల్, మార్చి 22 ప్రభాతవార్త: పుత్తూరు మున్సిపాలిటీ, గోవిందపాళెంలోని శ్రీ విద్యా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్ డ్రైవ్‌లో ఎంఆర్ఎఫ్ టైర్స్ లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగాలకు 115 మంది పాల్గొనగా వివిధ దశల్లో నిర్వహించిన ఇంటర్వ్యూల్లో 32 మంది అభ్యర్థులు నియామకం చెందినట్లు కళాశాల చైర్మన్ ఉమామహేశ్వర్ తెలియజేశారు. ఎన్నికైన అభ్యర్థులకు కంపెనీ సీనియర్ హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్ వెంకటరమణ నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో శ్రీ విద్యా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.మాణిక్యం, ఎంబీఏ కళాశాల ప్రిన్సిపాల్ హరిహరన్, అధ్యాపకులు పాల్గొని ఉద్యోగాలకు ఎన్నికైన అభ్యర్థులను అభినందించారు.

40ఏళ్ళుగా పరిష్కారం కాని స్మశానసమస్య పరిష్కారం

.తొట్టంబేడు, మార్చి 22 ప్రభాతవార్త

సుధీర్ఘకాలంగా గత 40 సంవత్సరాలుగా తీరని సమస్య ఎంఎల్ఏ బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి చొరవతో సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. మండలంలోని చిన్నకన్నలి గ్రామంలో స్మశానికికి దారిని కొందరు ఏళ్ళ తరబడి ఆక్రమించుకుని స్మశానికి దారి లేకఉండా చేయడంతో ఈసమస్యను గ్రామస్తులు ఎంఎల్ఏ దృష్టికి తీసుకువెళ్ళగా వెంటనే స్పందించిన ఎంఎల్ఏ బొజ్జలసుధీర్‌రెడ్డి స్థానిక తహశీల్దార్ మధుసూధనరావు, క్లస్టర్ ఇన్‌ఛార్జి మునిరాజనాయుడులకు వెంటనే తెలిపి అధికారులతో చర్చించి క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం స్మశానానికి సర్పంచ్ మరియు గ్రామస్తుల ఆధ్వర్యంలో దారి ఏర్పాటు చేశారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. సుధీర్ఘంగా ఉన్న సమస్యలను చికిటెలో పరిష్కరించడంలో చూపిన చొరవ బొజ్జలసుధీర్‌రెడ్డి ఒక్కరే అని తెలిపారు. ఈసందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. దారి ఏర్పాటు సమస్యను పరిష్కరించిన వారిలో తహశీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ నారాయణస్వామి, పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

తిరుపతి డివిజన్

శాస్త్ర జ్ఞానాన్ని భావితరాలకు అందించడమే లక్ష్యం

తిరుపతి విద్య, మార్చి 22 ప్రభాతవార్త

శాస్త్ర జ్ఞానాన్ని భావితరాలకు అందించడమే వర్సిటీల లక్ష్యం కావాలని రాజస్థాన సంస్కృత వర్సిటీ మాజీ వీసీ ప్రొఫెసర్ కేవీ రామకృష్ణాచారులు అభిప్రాయ పడ్డారు. జాతీయ సంస్కృత వర్సిటీ వేదికగా శబ్దబోధ మీమాంస అనే అంశంపై వారం రోజుల పాటు జరగున్న అంతర్జాతీయ వర్క్ షాపును ఆయన అతిథులతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పద్మభూషణ్ నావల్పాకం సతకోప రామానుజతాతాచార్య వద్ద తాను విద్యనభ్యసించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. వేదాంత గ్రంథాలపై ఆయన రాసిన వ్యాఖ్యానాలు నేటికి స్థిరస్థాయిగా నిలిచియాని కొనియాడారు. అనంతరం శాబ్దబోధమీమాంసపై విద్యార్థులకకు, పరిశోధకులకు అవగాహన కల్పించారు. వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ తాతాచార్య సంస్కృత భాషకు చేసిన సేవకు గుర్తింపుగా వర్సిటీలో శైక్షిక భవనానికి ఆయన పేరును పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సి రంగనాథన్, డాక్టర్ ఓజీపీ కళ్యాణ శాస్త్రి, 200మంది విద్యార్థులు అధ్యాపకులు ఆన్లైన్, ఆఫ్లైన్లో పాల్గొన్నారు.

నీటి వనరుల పరిరక్షణ అందరి భాధ్యత.

తిరుపతి విద్య, మార్చి 22 ప్రభాత వార్త మానవ జాతికి నీటి వనరులు ప్రధానమైనవని వాటిని పరిరక్షించుకోవాల్సిన భాధ్యత ప్రతి వ్యక్తిపై ఉందని ఎస్వీ అగ్రి కల్చరల్ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎంవీ రమణ అభిప్రాయపడ్డారు. కళాశాలలో శనివారం అంతర్జాతీయ నీటి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ వాతావరణం మార్పులు కారణంగా నీటి వనరులైన హిమ పాతాళపై (గ్లేషియర్స్) ఒత్తిడి ఏర్పడి సమీప ప్రాంతాలలో అకాల వర్షాలు, వరదలకు కారణమవుతున్నాయని తెలిపారు. ఆర్ఎఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ప్రతిమ ప్రసంగిస్తూ శిలాజ ఇంధనాల వాడకం అధికమవడం వలన హిమపాతాలపై తీవ్ర ప్రభావం పడుతుందని ఈ ప్రభావాన్ని తగ్గించడానికి ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై దృష్టి సారించాలన్నారు. ఇంధన వాడకాన్ని గణనీయంగా తగ్గించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కెమిస్ట్రీ విభాగాధిపతి గా పద్మజ.

**తిరుపతి విద్య, మార్చి 22 ప

గూడూరు డివిజన్

మహిళాభివృద్ధి టీడీపీ తోనే సాధ్యం : ఎమ్మెల్యే

గూడూరు, మార్చి 22 ప్రభాతవార్త : మహిళాభివృద్ధికి సీఎం చంద్రబాబు ఎనలేని కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ తెలిపారు. గూడూరు పట్టణంలోని వెలుగు కార్యాలయ ఆవరణలో జరిగిన పొదుపు మహిళల ఆత్మీయ సమావేశంలో ఆయనతో పాటు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భావం తరువాత మహిళలకు సరైన గుర్తింపు వచ్చిందని, దివంగత టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ సీఎం అయ్యాక మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని తెలిపారు. చంద్రబాబు పాలనలో డ్వాక్రా సంఘాలను ప్రారంభించి మహిళలను ఆర్థికంగా మహాశక్తిగా మార్చిన ఘనత ఒక్క టీడీపీకే దక్కుతుందన్నారు. మహిళలకు స్థానిక సంస్థల్లో చంద్రబాబు 50శాతం రిజర్వేషన్లు ఇచ్చి ముందుకు నడిపించిన గొప్ప నాయకుడని పేర్కొన్నారు. డ్వాక్రా మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బిల్ కలెక్టర్‌ను విధుల నుండి తొలగింపు

నాయుడుపేట, మార్చి 22 ప్రభాతవార _ : నాయుడుపేట పట్టణంలోని నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి దుకాణ ములకు సంభందించిన అద్దె రుసుము వసూళ్ళు చేయుటలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవుట్‌సోర్సింగ్ సిబ్బంది బిల్లు కలెక్టర్ పళ్ళం రమేష్‌ను విధుల నుండి తాత్కలికంగా తొలగిస్తున్నట్లు నాయుడుపేట మున్సిపాల్టి కమిషనర్ పజులుల్లా శనివారం తెలిపారు. ఈసందర్భంగా కమిషనర్ పజులుల్లా మాట్లడు తూ పట్టణంలోని దుకాణ సముదాయంలో అద్దె రుసుము వసూళ్ళుచేసి మున్సిపాల్టీ కార్యాలయంలో చెల్లించకుండా సొంత ఖర్చులకు వాడుకొన్నారన్న ఆరోపణలతో రమేష్‌ను తాత్కలికంగా విధుల నుండి తొలగించడం జరిగిందన్నారు. అద్దె రుసుము ఆరోపణలపై సీనియర్ సహాయకులు ఉపేంద్రధీరజ్‌ను నియమించి సమగ్ర విచారణ జరిపి సంపూర్ణ నివేదికను మున్సిపల్ కార్యాలయానికి సమర్పించాలని ఆదేశించడమైనదని ఆయన తెలియజేశారు.

29న మండల సర్వసభ్య సమావేశం

బాలాయపల్లి, మార్చి 22 ప్రభాతవార్త : ఈనెల 29న మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఉదయం వెలుగు సమావేశ మందిరంలో ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన జరుగుతుంది. ఎంపీడీవో డీజే వినీల్ కుమార్ తెలిపారు. తాగునీరు, వైద్యం, ఆరోగ్యం, హౌసింగ్, పశు వైద్యం, వ్యవసాయ శాఖ, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ ఇంకా పలు అంశాలపై చర్చిస్తారని తెలిపారు. సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, మండల స్థాయి అధికారులు హాజరు కావాలని కోరారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు : ఎస్ఐ

వెంకటగిరిరూరల్, మార్చి22 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా లోని వెంకటగిరి పట్టణంలో మద్యం సేవించి అటోలు, ద్విచక్ర వాహనాలు నడిపితే వారిపై కఠిన చర్యలు తప్పవని వెంకట గిరి ఎస్ఐ జి సుబ్బారావు హెచ్చరించారు. శనివారం పట్టణంలోని పలు ప్రాంతాలల్లో తనిఖీలు నిర్వహించి మద్యం సేవించి అటోలు, మోటర్ బైక్‌లు నడిపిపే వారి వాహనాలకు జరిమానా వేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సుబ్బారావు మాట్లడుతూ జిల్లా ఎస్స్పి మరియు గూడూరు డిఎస్పీ ఆదేశాలు మేరకు వాహనాలు మోటర్ బైక్‌లు తనీఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా ట్రాఫిక్ నిభంధనలు పాటటించకుంటే చర్యలు తప్పవని హచ్చరించారు. పట్టణ ప్రజలు పోలీసులకు తమ వంతు సహకారం అందదించాలని శాంత్రి భద్రతలకు ఎలాంటి అటంకం కలల్గించకుండా ఉండాలని కోరారు.

ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి : తహసీల్దార్

కోట, మార్చి 22 ప్రభాతవార్త : మీకు రేషన్‌కార్డు ఉందా, అందులో మీరు సభ్యులేనా, మరయితే తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాల్సిందే. వలస వెళ్లిన వారు, చిన్నపిల్లలు, మృతులు, 80 ఏళ్లు పైబడిన వారిని గుర్తించేందుకు రాష్ట్రప్రభుత్వం ఈకేవైసీ ప్రక్రియకు శ్రీకారంచుట్టింది. ఐదేళ్ల లోపు పిల్లలు, ఐదేళ్లకు పైబడి 12, 13 ఏళ్లలోపు పిల్లలకు ఈకేవైసీ నమోదు కావడం లేదు. వీరు ఆధార్ వివరాలు నవీకరించకపోవడం, వేలిముద్రలు నమోదు కాకపో వడంతో సమస్యలు ఎదురవుతున్నాయి. రేషన్‌కార్డులోని సభ్యులను సచివాల యాలకు పిలిపించి ఈకేవైసీ చేయించేందుకు ప్రయత్నించినా ఫలితం ఉండటం లేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రతి రేషన్ కార్డుదారుని ఈకేవైసీ చేయించాలని కోరింది. రానున్న రోజుల్లో ప్రభుత్వం కొత్త కార్డులు మంజూరుతో పాటు కార్డులోని కుటుంబ సభ్యుల పేర్లు, చిన్నారుల పేర్లు నమోదు వంటి వాటికి శ్రీకారంచుట్టింది. ప్రభుత్వ పథకాలకు సంబంధించి రేషన్‌కార్డు ఆధారంగా లబ్ధి చేకూరేందుకు ఈకేవైసీ ఉపయోగపడుతుంది. ఈ నేపథ్యంలో ప్రతి కార్డుదారుడు ఈకేవైసీ చేయించుకోవాలని కోట మండల తహశీల్దార్ కె.జయ జయరావు చెప్పారు. ఆయన శనివారం విలేఖరులతో మాట్లాడుతూ స్వగ్రామాలకు దూరంగా ఇతర ప్రాంతాల్లో ఉన్న వారు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడైనా మీసేవ, ఆధార్ కేంద్రాల్లో ఈకేవైసీ చేయించుకోవచ్చని తెలిపారు. ఈకేవైసీ ప్రక్రియ ప్రతి ఒక్కరూ చేయించుకోవాలని కోరారు.

ప్రాంప్ట్ ఇంజినీరింగ్‌పై శిక్షణ సదస్సు

కోట, మార్చి 22 ప్రభాతవార్త : కోట మండ లం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో మూడవ సంవత్సరం సిఎస్‌సి, ఐటి, ఏఐ, డిఎస్ విభాగాల విద్యార్థులకు శనివారం ప్రాంప్ట్ ఇంజినీరింగ్‌పై ప్రత్యేకమైన శిక్షణా తరగతులు జరిగాయి. ప్రాక్టికల్స్ అండ్ హ్యాండ్స్ ఆన్ సెషన్ కార్యక్రమం బైట్ ఎక్సెల్ కంపెనీ వారిచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకారణం గురుతేజ విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటిలజెన్సీ మోడల్స్‌లో ప్రాంప్ట్‌ల ప్రాముఖ్యత, ప్రాక్టికల్ డెమోస్ మరియు కోర్సు ప్రాజెక్టులకు ఉపయోగపడే టెక్నికల్స్ గురించి వివరించారు. ఈ ప్రయోగాత్మక శిక్షణా సదస్సుకు ముఖ్య అతిథిగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి ప్రయోగాత్మక శిక్షణ సదస్సుల వలన భవిష్యత్‌లో కోర్ జాబ్స్ పొందడానికి అవకాశం ఉంటుందన్నారు. సిఎస్‌సి విభాగాధిపతి డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులుగా... సురేష్ చైతన్య

కోట, మార్చి 22 ప్రభాతవార్త : గూడూరు డివిజన్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా ప్రముఖ న్యాయవాది, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి దాసరి సురేష్ చైతన్యను ప్రభుత్వం నియమిం చింది. 2010 నుంచి సురేష్ చైతన్య రష్ అనే ఫౌండేషన్ ఏర్పాటు చేసి షికారుల సమస్యలపై పోరాటం చేశారు. గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్‌కు విధేయుడిగా ఉంటూ బలహీన వర్గాల ప్రజలకు సేవలందిస్తున్నారు. ఈ నేపథ్య ంలో తనను ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యునిగా నియమించినందుకు గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని సురేష్ చైతన్య ఈ సందర్భంగా తెలిపారు.

సెప్టిక్‌ట్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోండి : కమిషనర్

నాయుడుపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : రాష్ట్రప్రభుత్వం స్వచ్ఛఆంధ్ర కార్పోరేషన్ ద్వార నాయుడుపేట మున్సిపాల్టీకి మంజూరు చేసిన సెప్టిక్‌ట్యాంక్ సేవలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని మున్సిపాల్టీ కమిషనర్ పజులుల్లా శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సెప్టిక్‌ట్యాంక్ అవసరమైనవారు ఒకట్రిప్పుకు రెండువేల రూపాయలు చెల్లించి సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

రోడ్డు పనులు పరిశీలన

కోట, మార్చి 22 ప్రభాతవార్త : కోటలో కోటి రూపాయలు వ్యయంతో జరుగుతున్న పంచాయతీరాజ్ రోడ్డు పనులను ఆ శాఖ క్వాలిటీ కంట్రోల్ ఇంజినీర్లు శ్రీనివాసరావు, శ్రీనివాసులు శనివారం పరిశీలించారు. కోటలోని రవినగర్‌లో వేసిన రోడ్డు, కోట మెయిన్ రోడ్డు నుంచి అంబేడ్కర్ గురుకుల పాఠశాలకు వేసిన మరో రోడ్డును క్వాలిటీ కంట్రోల్ ఇంజినీర్లు నిశితంగా పరిశీలించారు. నాణ్యత పరిమాణాలు ఏవిధంగా ఉన్నాయో పరిశీలించారు. వారి వెంట జిల్లా టిడిపి మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్‌బాషా ఉన్నారు.

ఫార్మాపాండు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

చిల్లకూరు, మార్చి 22 ప్రభాతవార్త : మండలంలోని కమ్మవారిపాళెం గ్రామంలో ఫార్మా పాండు 42 వేలు రూపాయలతో నిర్మాణానికి ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, పెంచలకోన ఆలయ కమిటీ మాజీ చైర్మన్ తానంకి నానాజీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్‌డిఏ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఫార్మాపాండు రైతులకు ఎంతో ఉపయోగకరమన్నారు. ఐదు ఎకరాలు లోపల పొలం ఉండే రైతుల ఉపాధి హామీ కూలీల ద్వారా మూడు తరగతులుగా రెండు మీటర్లు లోతు లోదు కోవచ్చని, వర్షాకాలంలో నిల్వ చేసిన నీటిని పంటలకు ఉపయోగించుకోవచ్చని తెలిపారు. పంటలకు తేమశాతం వచ్చి దిగుబడి ఎక్కువగా పొందవచ్చు అన్నారు. ఉపాధి పనుల కింద ప్రభుత్వం తరపున ఫార్మా పాండ్లు నిర్మిస్తోందని, రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన వివరించారు. ఏపీడి పి వరప్రసాద్, ఎంపీడీవో గోపి, మండల అధ్యక్షుడు ఉచ్చూరు వెంకటేశ్వర్లురెడ్డి, గ్రామ సర్పంచి చిట్టేటి నారాయణ, రాష్ట్ర మహిళా కార్యదర్శి గుండాల లీలావతి, నాయకులు పచ్చా వెంకటేశ్వర్లు నాయుడు, ఎదనపర్తి భాస్కర్ రెడ్డిజానకిరామి రెడ్డి, సర్పూరు నాగేశ్వరావు నాయుడు, మూగ శంకరయ్య, మేఘనూరు వెంకట కృష్ణయ్య, అన్నం మునిశేఖర్, కోట సతీష్, చిట్టేడు శ్రీనివాసులు, ఏపీఓ గిరి, తదితరులు పాల్గొన్నారు.

బ్రోచర్‌ను ఆవిష్కరణ

బాలాయపల్లి, మార్చి 22 ప్రభాతవార్త : వినియోగదారులు వస్తు, సేవల కొనుగోలులో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలి ఎన్సిసి కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటసుబ్బయ్య తెలిపారు. వినియోగదారులు వస్తువుల కొనుగోలు, సేవలు పొందే క్రమంలో నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. శనివారం స్థానిక విశ్వోదయ కళాశాలలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ తిరుపతి జిల్లా రిసోర్స్ పర్సన్ గెరిటి చెంచయ్య, విశ్వదయ డిగ్రీ కళాశాల లెక్చరర్స్ తదితరులతో కలిసి బ్యూరో ఆఫ్ ఇండియన్ (బీఐఎస్) స్టాండర్డ్స్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. గెరిటి చెంచయ్య మాట్లాడుతూ ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి15న నిర్వహణ ఉంటుందని వినియోగదారులు వస్తువుల కొనుగోలు, సేవలు పొందే క్రమంలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమా మహేశ్వర్, జ్యోతిశ్వర్, మంజునాథ్, యుగంధర్, రెడ్డిరాణి, రేవతిరెడ్డి, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గంగ కాలవలోపడి వివాహిత ఆత్మహత్య

వెంకటగిరి, మార్చి 22 ప్రభాతవార్త : బంగారు పేట వద్ద ఉన్న తెలుగు గంగ కాలవలో నాగమణి అనే మహిళ దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై సుబ్బారావు తెలిపారు. కుటుంబంలో వివాదం, అప్పుల కారణంగా నాగమణి ఆత్మహత్య చేసుకున్నట్లు ఆయన చెప్పారు. తెలుగు కాలువలో శవం ఉన్నట్లు స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. నాగమణి మృత దేహాన్ని పోస్టుమార్టం ఆస్పత్రిక తరలించి కేసు నమోదు చేసి ఎస్ఐ సుబ్బారావు దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధి హామీ పథకం ఏపీగా జ్యోతి

బాలాయపల్లి, మార్చి 22 ప్రభాతవార్త : ఉపాధి హామీ పథకం నూతన ఏపీఓగా సి.జ్యోతి బాధ్యతలు స్వీకరించారు. తిరుపతి జిల్లా చంద్రగిరి నుంచి విధులు నిర్వహిస్తూ బాలాయపల్లి ఏపీవోగా బదిలీ అయ్యారు. బాలాయపల్లిలో పనిచేస్తున్న ఏపీవో ఆషారాణి తిరుపతి జిల్లా పాకాలకు బదిలీ అయ్యారు.

విశిష్ట సంఖ్య గుర్తింపు వేగవంతం చేయాలి

వాకాడు, మార్చి 22 ప్రభాతవార్త : మండలంలోని రైతులు విశిష్ట సంఖ్య గుర్తింపు వేగవంతం చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ ప్రసాద్ రావు అన్నారు. శనివారం వాకాడు మండలంలోని వాకాడు, నిడిగుర్తి గ్రామ సచివాలయ కేంద్రాలలో రైతుల విశిష్ట గుర్తింపు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వాకాడు మండలం ఇప్పటివరకు 58 శాతం మాత్రమే రైతుల విశిష్ట సంఖ్య గుర్తింపు జరిగిందన్నారు, ఈ నెలకు లోపు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధించిన వ్యవసాయ సిబ్బందికి ఆదేశించారు. ఆయన వెంట జిల్లా సహాయ వ్యవసాయ అధికారి ధనంజయరెడ్డి, టెక్నికల్ వ్యవసాయ అధికారి హరిత, నాయుడుపేట సహాయ వ్యవసాయ అధికారి సుశేంద్ర ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి దీప, మండల వ్యవసాయ సహాయకులు లక్ష్మయ్య, సుబ్రహ్మణ్యం, నాగరాజు, రైతులు తదితరులు ఉన్నారు.

యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రస్‌లో 4 కేజీల గంజాయి!

నాయుడుపేట, మార్చి 22 ప్రభాతవార్త : కామాక్షియ యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రస్ రైల్లో 4 కేజీల గంజాయి ఉన్నట్లు రైల్వేపోలీసులు గుర్తించి పట్టుకున్న సంఘటన శనివారం వెలుగు లోనికి వచ్చింది. సేకరించిన సమాచారం మేరకు చెన్నై నుండి నెల్లూరు వెళుతున్న మెమో సాంకేతిక లోపంలో నాయుడుపేట-దొరవారిసత్రం మధ్యలో ఆగిపోయింది. అదేమార్గంలో వస్తున్న కామాక్షయ- యశ్వంత్‌పూర్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రస్‌ను రైల్వేఅధికారులు దొరవారిసత్రం వద్ద నిలిపివేశారు. దీంతో ట్రైన్‌లో చెకింగ్ జరుగుతుందని అనుమానం వచ్చిన గంజాయి స్మగ్లర్లు తమవద్ద బ్యాగ్‌లో ఉన్న 4 కేజీల గంజాయిని ప్లాటుపామ్ వద్ద వదేసి అక్కడ నుండి పరిపోయారు. ప్లాటుపామ్‌పై నల్లబ్యాగ్‌ను గుర్తించిన రైల్వేఅధికారులు పోలీసులకు సమాచ్చారం అందించారు. విషయం తెలుసుకొన్న నూళ్ళూరుపేట రైల్వేఎస్సై తనసిబ్బందితో కలిసి దొరవారిసత్రం వద్దకు చేరుకొని బ్యాగ్‌ను పరిశీలించగా అందులో 4 కేజీల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. పట్టుబడిన గంజాయిని నూళ్ళూరుపేట రైల్వేపోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీవారి సేవలో అహోబిలం మఠాధిపతి

తిరుమల, మార్చి 22ప్రభాతవార్తప్రతినిధి: అహోబిలం 46వ పీఠాధిపతి రంగనాథయ తీంద్ర మహాదేశికన్ శనివారం ఉదయం శిష్యులతో కలసి శ్రీవారిని దర్శించుకున్నారు. అంతకుముందు స్వామివారికి టిటిడి ఈఓశ్యామలరావు, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, ఆలయ అర్చకులు పెద్దమర్యాదతో స్వాగతం పలికారు.

పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధచూపాలి : డిపివో

వెదురుకుప్పం, మార్చి 22 ప్రభాతవార్త : పరిసరాల పరిశ్రుభత పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్‌రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శనివారం పంచాయతీ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, తద్వారా అంటురోగాల నుంచి ప్రజలను కాపాడటంకు వీలవుతుంద న్నారు. వేసవి కాలంలో మంచినీటి సమస్యలు తలెత్త కుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని చూచించారు. ఇంటింటి సర్వేలో అధికారులు తీసుకోవ లసిన జాగ్రత్తలు, మెలుకువలను వివరించారు. సర్వేలో ప్రభుత్వం లక్ష్యం చేరుకోవడంతో పాటు సమగ్రంగా వివరాలు సేకరించాలని చూచించారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పంచాయ తీలలో సమస్యల పరిష్కరం కోసం కృషి చేయాలన్నారు. అలాగే పంచాయతీ లలో సంపద సృష్టి కేంద్రాల నిర్వహణ కొరకు ప్రత్యేక చర్యలు తీసుకోవలన్నారు. వాటి నిర్వహణలో నిర్లక్ష్యం వదలి లక్ష్యం దిశగా అధికారులు పనిచేయాలని చెప్పారు. అనంతరం మండలంలోని కొమరగుంట పంచాయతీలోగల చెత్త ద్వారా సంపద తయారీ కేంద్రంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇవోపిఆర్‌డి పురుషోత్తం, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

25న కల్యాణ వెంకన్న ఆలయంలో "పుష్పయాగం"

ఆలయంలో రేపు అంకురార్పణ

చంద్రగిరి, మార్చి 22 ప్రభాతవార్త: శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఈ నెల 25న పుష్పయాగం నిర్వహించనున్నట్లు టిటిడి పిఆర్ఓ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 18 నుండి 26 వరకు ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలను అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాలలో అర్చక, పరిచారిక, అధికార, అఈనధికార, భక్తుల వలన ఏదైనా లోపాలు చోటుచేసుకున్నట్లయితే వాటికి ప్రాయశ్చిత్తంగా స్వామి వారికి పుష్పయాగం నిర్వహించడం ద్వారా సమస్తదోషాలు తొలగిపోగలవని విశ్వాసం వుండటంతో ఆనవాయితీగా వస్తున్నది. ఇందులో భాగంగా ఈ నెల 24న సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల మధ్యన వైదపండితులు పుష్పయాగ మహోత్సవానికి అంకురార్పణ గావించనున్నారు. 25న ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత స్వామివారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు ఆలయ ఆవరణలో పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో 25న ఆలయంలో నిర్వహించే స్వర్ణపుష్పార్చన, నిత్య కళ్యాణోత్సవం సేవలను రద్దు చేశారు.

-తిరుచ్చి వాహనంపై దేవదేవుడు

కల్యాణ వెంకన్న ఆలయంలో శనివారం సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేతుడైన దేవదేవుడు శ్రీనివాసుడు తిరుచ్చి వాహనంపై ఆలయ మాడవీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ వాహన సేవలో కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఇఓ ఎం.గోపినాథ్, సూపరింటెండెంట్ రాజకుమార్,, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ద్వారక మునికుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

సోమవారం నుంచి పీజీఆర్ఎస్ వేళల్లో మార్పు

- ఉదయం 9.00నుంచి మధ్యాహ్నం 1 గంట వరకే అర్జీలు స్వీకరణ
- సద్వినియోగం చేసుకోవాలని - తిరుపతి జిల్లా ప్రజలకు కలెక్టర్ వెల్లడి

తిరుపతి కలెక్టరేట్, మార్చి 22 ప్రభాతవార్త : ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా సోమవారం నుంచి కలెక్టరేట్‌లో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కు వచ్చి అర్జీలు ఇచ్చే వేళల్లో మార్పులు చేస్తున్నట్లు తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. జిల్లాలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా ప్రజల సౌకర్యార్థం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జిల్లా కలెక్టరేట్‌లో పాటుగా డివిజన్, మండలాల కేంద్రాలలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని ప్రజలు ఈ మార్పును గమనించి సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలియజేశారు.

గణనాధుని దర్శించుకున్న ఏపీ హైకోర్టు న్యాయమూర్తి

కాణిపాకం, మార్చి 22 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పోర్టు పోలియో జడ్జి జస్టిస్ సురేష్‌రెడ్డి శనివారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేద మంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారి వెంట జిల్లా జడ్జి భీమారావు, ఐరాల తహశీల్దార్ మహేష్‌కుమార్, చిత్తూరు రూరల్ వెస్ట్ సీఐ శ్రీధర్‌నాయుడు, స్థానిక ఎస్సై ధరణీధర, సూపరెండెంట్‌లు వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రవిలతో పాటు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శభాష్ కలెక్టర్

- రూ.5.25 కోట్లు ఓ సొసైటీ నుంచి రుయా పేద రోగులకు వైద్యం కోసం అందజేత
- కలెక్టర్‌ను అభినందించిన రుయా యాజమాన్యం, డాక్టర్ల బృందం, పేద రోగులు

తిరుపతి కలెక్టరేట్, మార్చి 22 ప్రభాతవార్త : తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తన హయాంలో మరో పర్యాయం జిల్లా పేద ప్రజల పక్షపాతి అని నిరూపించుకున్నారు. సాక్ష్యాత్తు కలెక్టర్ చొరవతో గుర్గాన్‌లో ఉన్న ఆర్ఈసీ ఫౌండేషన్ వారు ఎస్.వి.ఆర్.ఆర్ ప్రభుత్వ స్వజన ఆస్పత్రి, తిరుపతి ఆస్పత్రి డెవలప్‌మెంట్ సొసైటీ ద్వారా పేద రోగుల వైద్య సదుపాయాల నిమిత్తం సుమారు రూ.5.25 కోట్ల విలువైన పరికరాలను కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద వితర చేయడానికి సమ్మతించారు. దాని నిమిత్తం ఒప్పందం కుదుర్చుకోవడానికి విజయవాడ ప్రాంతీయ విభాగంలోని అధికారులు సంజయ్ కుమార్ రాయ్, చీఫ్ ప్రోగ్రామ్ మేనేజర్ ఆర్ఈసీ శ్రావణ్‌కుమార్ సింగ్, రీజనల్ ఆఫీసర్, విజయవాడ వారు గౌరవ పూర్వకంగా తిరుపతి కలెక్టర్ సమక్షంలో ఎస్.వి.ఆర్.ఆర్ ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి, తిరుపతి పర్యవేక్షణా ధికారి డాక్టర్ జి.రవిప్రభు తో నేటి శనివారం ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. దీని ప్రకారం ఆరునెలల వ్యవధిలో ఈ విలువైన ఆస్పత్రి పరికరా లను రుయా ఆస్పత్రికి వితరణకు సమకూర్చడానికి ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా ఆస్పత్రి పర్యవేక్షణాధికారి డాక్టర్ జి. రవిప్రభు, ఎస్.వి.ఆర్.ఆర్ ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి, తిరుపతి వైద్య, ఇతర సిబ్బంది తరపు తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

గోవింద నామస్మరణలతో మారుమరోగిన తిరుపతి నగరం

తిరుపతి కార్పొరేషన్, మార్చి 22 ప్రభాతవార్త: శనివారం రోజున తిరుపతి నగరం గోవింద నామస్మరణలతో మారు మ్రోగింది. తిరుపతి నగరంలో మరింత ఆధ్యాత్మిక శోభను పెంచడానికి ఇటు స్థానికల్లోనూ అటు భక్తుల్లోనూ భక్తి భావాన్ని మరింత పెంచాలని సంకల్పంతో స్థానిక భజన మండలి కళా కారులు ప్రతి శనివారం నగరంలో గోవింద నామ సంకీర్తనలను చేపడుతున్నార